తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

అక్టోబర్-2020 ₹20/-



కరోనా భయాన్ని జయించి
నవ్వుల పువ్వులు పూయించిన
సందడి!

కార్టూన్, సిసింద్రీ లాంటిది!

మినీ కథా చక్రవర్తి
శ్రీ కె.బి.కృష్ణగారితో ముఖాముఖి



సాంస్కృతిక సలహాదారులు
డా॥కె.వి.రమణ I.A.S (Rtd) గారి అభినందనలతో...

# మూగజీవుల లబోదిబోలు

వనజశ్రీ

















స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

సంపాదకులు: రాము.పి

అక్టోబర్-2020

18వ సంవత్సరం ✦ 196 వ సంచిక

*Publisher & Editor*- Ramu.P

*Full Pillar*- Bnim

*Well Wishers:*


Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku

*D.T.P*

P. Ramalakshmi, 9440304993

*Perpetuals*

A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat



ముఖచిత్రం: అనుష్క

సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా
రూ.5000/-లు

Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**

**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.

## హాయ్...హాస్యానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... సన్నిహితులకు విజయదశమి శుభాకాంక్షలు.**

వినడం గొప్ప లక్షణం. ఎదుటివాళ్ళు ఏం చెప్తున్నారో ముందు విన్నాక తరువాత మన అభిప్రాయం చెప్పటం మంచి పద్ధతి. కానీ కొంతమంది మనం ఏం చెప్తున్నా మధ్యలో అడ్డుపడి 'మాకు తెలుసు' అని అంటుంటారు. అలాంటి వాళ్ళు జీవితంలో ఏ కొత్త విషయం నేర్చుకోవడానికి ఆస్కారం ఉండదు.

మరీ అతిగా మాట్లాడే(వాగే)వాళ్ళకు దూరంగా ఉండటం మంచిదే గానీ... అన్నివేళలా వినటం మానేస్తే చాలా కోల్పోతాం!

కొంతమంది ఉంటారు- వాళ్ళకే అన్నీ తెలుసు అన్నట్లు మాట్లాడుతుంటారు. వాళ్ళు మరీ ప్రమాదకారులు...ఎందుకంటే వాళ్ళ గొప్పతనం వ్యక్తీకరించడానికి తప్పుడు విషయాలు కూడా 'ఇది ఇంతే' అన్నట్లు చెప్తుంటారు. అలాంటి వాళ్ళకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

సుమతి శతకంలో చెప్పినట్లు-
'వినదగునెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్...'

ఎదుటివాళ్ళు చెప్పినవి వినాలి!... అందులో మంచి చెడులను ఆలోచించి, నిజానిజాలు తెలుసుకుని ఆచరించడం తెలివైన లక్షణం అనిపించుకుంటుంది.

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...



Ramu.P

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

*Smile in every page Satisfaction in every smile*

నవ్వుకు కారణం ఆనందం!

# ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...

## కథలు


| | | |
|---|---|---|
| **అల్పసంతోషులు** | -గొర్తి.వాణిశ్రీనివాస్ | **- 18** |
| **పదహారు మిఠాయిల నోము** | -డా॥చివుకుల పద్మజ | -22 |
| **పాపం...పాపారావ్!** | -అడ్డాల శ్రీనివాసరావు | -32 |
| **మతిమరుపు గోవిందం** | -ములుగు లక్ష్మీ మైథిలి | -43 |
| **మనవరాలితో మూడువారాలు** | - సునీల పోతుల | -46 |


## సీరియల్స్


| | | |
|---|---|---|
| **సుందరి-సుబ్బారావు** | -మల్లాదివెంకటకృష్ణమూర్తి | **-14** |
| **ఇందు చందు-నవ్వులవిందు** | -కంఠ్లకుంట శరత్‌చంద్ర | **-38** |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| **హాస్యానందం శతకం** | -కుంచనపల్లి ద్వారకానాథ్ | **-5** |
| **తర్కారావు కథలు** | -గంగాధర్ వడ్లమన్నాటి | **-36** |
| **ఫన్‌పంచ్-సెంటర్ అట్రాక్షన్** | -గుండు సుదర్శన్ | **-26** |


## ప్రత్యేకం


| | | |
|---|---|---|
| **కరోనా భయాన్ని జయించి నవ్వుల పువ్వులు పూయించిన సందడి!** | | **-10** |
| **కార్టూన్ సిసింద్రీ లాంటిది!** | -బ్నిం | **-20** |
| **కరోనాలో దసరా** | | **-21** |
| **'మినీ కథా చక్రవర్తి' కె.బి.కృష్ణగారితో ముఖాముఖీ** | | **-28** |
| **ఆర్టూన్లు** | | **-42,49** |
| **దొంగలు బాబోయ్ దొంగలు** | -ఏవీఎమ్ | **-45** |
| **సహజ మరణం** | -దయాకర్ | **-50** |


**కథలకు బొమ్మలు**- దయాకర్, కృష్ణ, వెంకట్, చైతన్య.

## కార్టూన్ శీర్షికలు...


| | |
|---|---|
| లబోదిబోలు | -2 |
| సినీటూన్ | -4 |
| నవ్వులబడి | -6 |
| ప్రోత్సాహక బహుమతులు | -7 |
| శంకర్‌గారి రేఖాశీస్సులు | -8 |
| నవ్వే ఆనందం | -16 |
| మన జనాలు | -24 |
| ఆఫీస్ టూన్ | -25 |
| అదన్నమాట | -34 |
| కింకారావం | -35 |
| లాఫింగ్‌పిల్ | -35 |
| చిత్రహాసం | -37 |
| టింకు | -40 |
| మిస్టర్ కాక్ | -41 |
| సైలెంట్ స్మైల్ | -41 |
| రాజాధిరాజరాజమార్తాండ | -44 |
| ఈతరం కోడలు | -44 |
| ఫ్యూచర్ పంచ్ | -48 |
| ది బెస్ట్ కార్టూన్ | -52 |



## ఈ సంచికలో కార్టూనిస్టులు


- ఏవీఎమ్
- సుభాని
- సరసి
- గోపాలకృష్ణ
- లేపాక్షి
- బాచి
- బన్ను
- రామశర్మ
- రామ్‌శేషు
- గాంధి
- నాగిశెట్టి
- నాగ్రాజ్
- కృష్ణ
- సాయికృష్ణ
- కామేష్
- ఆదినారాయణరావు
- దయాకర్
- చక్రవర్తి
- హరి
- శ్రీ
- అర్జున్
- తోపల్లి ఆనంద్
- వడ్డేపల్లి వెంకటేష్
- మోహన్ కుమార్
- కళాధర్
- టి.ఆర్.బాబు
- రవిశర్మ
- దాస్
- చైతన్య
- కందికట్ల
- అరుణ్
- ప్రసిద్ధ
- కాశ్యప్
- నాథ్
- దొరశ్రీ
- శ్రీధర
- పద్మ
- శరత్‌బాబు
- వనజశ్రీ
- షేక్ సుభాని
- వర్మ
- ఎమ్.ఎ.రవూఫ్
- ఆనంద్ గుడి
- సత్య
- టి.భాస్కర్
- ప్రేమ్
- ప్రభాకర్
- కోన


## సినీటూన్



BANNU








కంచనపల్లి ద్వారకానాథ్, 9985295605

**తీ**పి మధుమేహానికి హాని చేస్తుంది
తీపి కబురు మనసును పులకింప చేస్తుంది
మనసారా నవ్వుకుంటే ఆయుష్యు పెరుగుతుంది
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥74॥

శ్రామికుడు సేదతీరినపుడు వుల్లాసం
ప్రేమికుడు కలిసినపుడు ఆహ్లాదం
పూర్వ విద్యార్థులు ఒకచోట చేరితే బ్రహ్మానందం
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥75॥

**వి**ద్య తోటి మహాయోగము
విత్తమున్న మహా భోగము
యోగా భోగములకు నవ్వు తోడైన భోగ భాగ్యము
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥76॥

**క**ష్ట సుఖములు పంచుకున్నట్లు
సంతోషముగా నవ్వులు పంచుకో
కలకాలం నిలబడిపోవు ఈ భవబంధాలు
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥77॥

జంధ్యాల, ఈవీవీలు
తీసిన హాస్య చిత్రాపు ప్రయోగాలు
ప్రేక్షకులు తలచి తలచి నవ్వుకునే సన్నివేశాలు
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥78॥

**ఎ**యిర్ హోస్టెస్, మోడల్స్, రిసప్షనిస్ట్‌ల
అందానికి నవ్వు అందం
పలకరింపుల్లో ఆకర్షించేటి చందం
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥79॥

**న**వ్వు పాటలు సినిమాల్లో కోకొల్లలు
నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి అన్నారు
అందుకే నవ్వుతూ బతకాలిరా నవ్వుతూ చావాలిరా
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥80॥




✦ **జి.పార్థసారథి, హైదరాబాద్**

సెప్టెంబర్ పత్రిక చూడగానే ఆశ్చర్యపోయాను వెనుక పేజీలో ఉన్న ఆహ్వానం చూసి! ఏమిటీ ఈ రోజుల్లో సభనా!! అని, చూద్దాం ఏం జరుగుతుందో అని 20వ తేదీ కోసం ఎదురు చూసి, ఆ రోజు నేను సభకొచ్చాను(నేనుండేది కోఠిలో). అక్కడ మహా మహులు కె.వి.రమణాచారిగారు, తనికెళ్ళ భరణిగారు, యండమూరి గార్లను చూసి నేను చాలా థ్రిల్ ఫీల య్యాను. మీ నిర్వహణకు, చిత్తశుద్ధికి జోహర్లు. కరోనా ఒక వైపు, వర్షం మరో వైపు భయపెడుతున్నా... కార్టూనిస్టులు ఇంతమంది హాజరవడం నిజంగా గ్రేట్!

✦ **పి.వి.రామశర్మ, విశాఖపట్నం.**

ప్రముఖ మహిళా కార్టూనిస్ట్ స్వర్గీయ శ్రీమతి వాగ్దేవి గారి జ్ఞాపకార్థం వారి భర్త శ్రీ విశ్వేశ్వరరావు గారు ప్రతీనెల ఇస్తున్న పురస్కారం సెప్టెంబర్ 2020 నెలకు గాను నన్ను ఎంపిక చేసి, పురస్కార పత్రం, నగదు పురస్కారం హాస్యానందం ద్వారా అందజేసినందులకు శ్రీ విశ్వే శ్వరరావు గారికి, హాస్యానందంకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతీ సంవత్సరం మే నెల 20న హైదరాబాద్‌లో జరిగే తెలుగు కార్టూ నిస్టుల దినోత్సవం సభలో శ్రీమతి వాగ్దేవి గారిని కలిసి ముచ్చటించడం అలవాటైపోయింది. చివరిసారిగా, 2018వ సంవత్సరం తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభలో శ్రీమతి వాగ్దేవి గారిని నా శ్రీమతి తో సహా కలిసి మాట్లాడిన క్షణాలు ఇప్పటికీ నా కళ్ళ ముందు మెదులుతూనే ఉన్నాయి.



✦ **ఓనావ, హైదరాబాద్**

మహేశ్ బాబు 'అతడు' సినిమాలో తనికెళ్ళ భరణి చెప్పే ఓ డైలాగ్ ఉంది. 'ఎవడైనా కోపంగా కొడతాడు, బలంగా కొడతాడు... ఆడేంట్రా... చాలా శ్రద్ధగా కొట్టాడు! ఏదో గోడ కడుతున్నట్టు... గులాబీ మొక్కకు అంటు కడుతున్నట్టు...' అని.... ఇవాళ 'హాస్యానందం' రాముగారిని చూస్తే అదే డైలాగ్ గుర్తొచ్చింది. ఆయన ఏ పనిచేసిన చాలా శ్రద్ధగా చేస్తారు... ఏదో గోడ కడుతున్నట్టు... గులాబీ మొక్కకు అంటు కడుతున్నట్టు!! శ్రీ తలిశెట్టి రామారావు జయంతి సందర్భంగా నిర్వ హించిన కార్టూన్ల పోటీ బహుమతి ప్రదానోత్సవం సెప్టెంబర్20, సాయంత్రం జరిగింది. 'హాస్యానందం' రాము గారు బహుమతి గ్రహీతలకు ఇచ్చిన సర్టిఫికెట్ ఓ ఎత్తు అయితే... నగదు పారితోషికాన్ని ఓ అందమైన కవర్‌లో పెట్టి ఇచ్చారు. దానికి ముందు, వెనుక ఓ చిన్న స్టిక్కర్... విజేతల ఫోటోతో!! ఆ కవర్ చూడగానే భలే ముద్దొచ్చింది. చేసే పనిపట్ల ఎంత ప్రేమ లేకపోతే... ఇంత ఓపికగా, అందంగా దానిని చేస్తారో కదా అనిపించింది.

ఆ రోజు రాముగారి పెళ్ళి రోజట. సహజంగా ఎవరైనా ఇలాంటి రోజును కుటుంబ సభ్యులతో గడుపుతారు. కానీ రాముగారు కార్టూని స్టులే తన కుటుంబమని భావిస్తారు... అందువల్ల ఈ వేడుకకు ఇదే సరైన రోజు నిర్వహించారు.

రాముగారూ... మీ నిబద్ధతకు, మీ నిర్మల మనస్సుకు... టేక్ ఏ బౌ!!



# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం**
కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-**
ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు&** ప్రశంసాపత్రం
**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు**
అందజేస్తున్నారు.




ఈ నెల పురస్కార గ్రహీత **-అర్జున్**

## ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ !

**ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు**
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి
**ఒక మంచి కార్టూన్‌కి**
**రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూన్ 52 వ పేజీలో

**ఈ నెల స్పెషల్ కార్టూన్‌గా అప్పట్లో బాగా నచ్చిన కార్టూన్‌కి ఈ బహుమతి ఇవ్వాలని ముచ్చటపడి హాస్యానందం డిశంబర్-2013లో ప్రచురించిన కార్టూన్‌కి ఈ బహుమతి ప్రకటించారు.**

ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్-
**నాగిశెట్టి**




కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్.
**(జె. శ్రీరామచంద్రమూర్తి గారు)**
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని**
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**


ఈనెల బహుమతి పొందిన కార్టూన్



Happy Birthday

# Shankar గారి రేఖాశీస్సులు


**'అక్టోబర్'** లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ
**జన్మదిన శుభాకాంక్షలు.** -హాస్యానందం




గోపాలకృష్ణ- అక్టోబర్,8



లక్ష్మణ్ వనచర్ల-అక్టోబర్,8



రాజమౌళి వేముల-అక్టోబర్,9



రవీంద్ర- అక్టోబర్,13



సి.ఆర్.రాజు-అక్టోబర్,25



బ్నిం- అక్టోబర్,28

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)

## గమనిక

దండెంరాజు ఫౌండేషన్ బెంగళూరు వారి సౌజన్యంతో
హాస్యానందం నిర్వహించిన మినీ హాస్య కథల పోటీలో
బహుమతి పొందిన కథలు నవంబర్ సంచికలో ప్రచురించబడతాయి!
కావున
**డిశంబర్ సంచిక టీవీ సీరియల్ ప్రత్యేక సంచికగా రూపొందుతుంది.**

కొత్త కొత్త ఐడియాల కోసం కార్టూనిస్టు నిరంతరం ఆలోచిస్తూనే ఉండాలి. తనదంటూ ఒక ప్రపంచాన్ని నిర్మించుకుని, రోజంతా తన లోకంలో నిరంతరం మనో మథనం చెయ్యాలి. అయితే అతడి ఆలోచనకి, కృషికి ఆర్థికంగా అంత ప్రోత్సాహం లభించదు. కేవలం ఆ రంగం మీద ఉన్న ప్రేమతో అతడు బొమ్మలు గీస్తూ ఉంటాడు. అలాంటి కార్టూనిస్టులకి వెన్నుగా నిలబడింది హాస్యానందం! దానికి నా వంతు ఉడతా భక్తిగా **పదివేల రూపాయలు బహుమతి** అందజేయమని కోరుతున్నాను.

పోటీ మాత్రం వినూత్నమైన రీతిలో ఉండాలి.

**-యండమూరి వీరేంద్రనాథ్**

## ప్రఖ్యాత రచయిత
## శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారు
## నిర్వహిస్తున్న కార్టూన్ పోటీ



**నిబంధనలు:**

- ఒకోక్కరు ఒక కార్టూన్ మాత్రమే పంపాలి!
- కార్టూన్ మీద సంతకం చేయకుండా మరో పేపర్ పై సంతకం చేసి పంపాలి!
- కార్టూన్ చేరాల్సిన ఆఖరి తేదీ: నవంబర్,10,2020

కార్టూన్ ఈ మెయిల్‌కి పంపండి-

**hasyanandampoteelu@gmail.com**

న్యాయ నిర్ణేతలచే ఎంపిక చేయబడిన ఆరు కార్టూన్లు డిశంబర్ సంచికలో ప్రచురించబడతాయి. వీటిలో ఎక్కువమంది పాఠకులు మెచ్చిన కార్టూన్‌కి **5,000 రూపాయలు**, మిగిలిన 5 కార్టూన్లకి (ఒకోదానికి) **1,000 రూపాయలు** చొప్పున బహుమతి ఇవ్వబడుతుంది. **మొత్తం 10,000 రూపాయలు నగదు పారితోషికం శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారు అందజేస్తారు.**

---

హాస్యానందం సౌజన్యంతో

### ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం (14,నవంబర్) సందర్భంగా

### రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్ క్లబ్, గుంటూరు వారు నిర్వహిస్తున్న

# చక్కెర 'కేళి'

## పేరడీ పాటల పోటీలు

(తెలుగు సినిమా పాటలు మాత్రమే)

**నిబంధనలు:**

- అంశం- షుగర్ వ్యాధి గురించే అయ్యుండాలి!
- షుగర్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు, వచ్చిన తరువాత జాగ్రత్తలు సూచిస్తూ పాటలు రాయండి.
- పేషేంట్లను కించపరిచేటట్లు, భయపెట్టేటట్లు పాటలు ఉండకూడదు.
- ఆరోగ్యంగా ఉండేట్లు, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉత్సాహ పరిచేటట్లు పాటలు ఉండాలి.
- మీరు రాసిన పాటకు ఒరిజినల్ పాట మీరు గానీ మీ వాళ్ళెవరిచేతనైనా పాడి(ంచి) వాట్సాప్‌కు గానీ (9849630637) , మెయిల్‌కు గానీ పంపండి!
- పాటలు మాకు చేరాల్సిన **ఆఖరు తేదీ: 1-12-2020.**

పాటలు ఈ మెయిల్‌కి పంపవలెను.
**hasyanandampoteelu@gmail.com**

*With best compliments from*
Dr.V.V.Rama Kumar,
**S.V.R. Diabetes Care & Research Centre**
Kothapeta, Guntur-522 001

**ఒకో పాటకి 1000 రూపాయలు చొప్పున 10 పాటలకు బహుమతులు.**

# కరోనా భయాన్ని జయించి నవ్వుల పువ్వులు పూయించిన సందడి!

**ప్రతి యేడాది మే 20వ తేదీ తొలి తెలుగు వ్యంగ్యచిత్రకారులు శ్రీ తలిశెట్టి రామారావు జయంతి నాడు కార్టూనిస్టుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే వేదికపై తలిశెట్టి రామారావు కార్టూన్లపోటీ విజేతల బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంటుంది. కానీ ఈసారి కరోనా కారణంగా ఈ కార్యక్రమం సెప్టెంబర్ 20న కొంత లేటుగా జరిగినా లేటెస్ట్‌గా జరిగింది.**











**క**రోనా భయాన్ని పక్కన పెట్టి నవ్వుల పువ్వులు పూయించడానికి, తమకు జరిగే సత్కారాన్ని, బహుమతులను స్వీకరించడానికి కార్టూనిస్టులు హాజరైన తీరు అమోఘం.

గతంలో మాదిరిగానే భారీ సంఖ్యలో కార్టూనిస్టులు ఈ వేడుకకు హాజరై, ఆత్మీయులను కలుసుకుని ఆ సాయంవేళను హాయిగా ఆస్వాదించారు. మధ్యాహ్నం నుండి పడుతున్న వర్షాన్నీ, సాయంత్రం మొదలైన ఐ.పి.ఎల్. 2020ని కూడా పట్టించుకోకుండా 'తలిశెట్టి రామారావు అవార్డు 2020'ని అందుకోవడానికి కార్టూనిస్టులు హైదరాబాద్ తిలక్ రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాంగణానికి రావడం గొప్ప విశేషం.

సత్కళాభారతి, హాస్యానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా॥ కె.వి.రమణ, ప్రముఖ నటులు, రచయిత శ్రీ తనికెళ్ళ భరణి, ప్రముఖ రచయిత డా॥యండమూరి వీరేంద్రనాథ్, అచ్చంగా తెలుగు నిర్వాహకురాలు శ్రీమతి భావరాజు పద్మిని, బాపురమణ అకాడమీ నిర్వాహకులు శ్రీ వి. సుబ్బరాజు హాజరయ్యారు.

బాపురమణ అకాడమీ అధ్యక్షులు శ్రీ వి.సుబ్బరాజుగారు స్వాగతోపన్యాసం చేసారు.

డా॥ కె.వి.రమణాచారిగారి కోరిక మేరకు 'హాస్యానందం' రాము దంపతుల వివాహ వార్షికోత్సవం జరిగింది.

సహజంగా ఎవరైనా వివాహ వేడుకను కుటుంబానికే పరిమితం చేస్తారని, కానీ రాముకు





‘గత 18 యేళ్ళుగా వస్తున్న హాస్యానందం కొనసాగేలా చర్యలు తీసుకోవాల్సింది పాఠకులేనని, తన వంతుగా పదిమంది జీవిత చందాదారులను ఈ పత్రికకు అందిస్తానని’... డా॥కె.వి.రమణగారు తెలిపారు. మూలధనం కొంత ఏర్పాటు చేసి పత్రిక నిర్వహణ సులభసాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. జీవితచందా 5000 రూపాయలుగా నిర్ణయించారు.



వెంటనే స్పందించిన బాపు రమణ అకాడమీ అధ్యక్షులు శ్రీ వి.సుబ్బరాజుగారు తనవంతుగా పదిమందిని జీవిత చందాదారుల్ని చేర్పిస్తానని హామీ ఇచ్చారు. మొదటి జీవితచందాని, ఆత్రేయపురం గ్రంథాలయానికి డా॥రమణగారి చేతుల మీదగా హాస్యానందం సంపాదకులు శ్రీ రాముగారికి అందజేసారు. సభకు విచ్చేసిన ఒంగోలువాసి శ్రీ చిరంజీవిగారు స్పందించి 5వేల రూపాయలు అందజేసారు. తను కూడా ఐదుగురి చేత జీవితచందాదారుల్ని చేర్పిస్తానని మాట ఇచ్చారు.



ప్రఖ్యాత రచయిత
డా॥ యండమూరి వీరేంద్రనాథ్
ఒక కార్టూన్ పోటీ కోసం,
10,000 రూపాయలు నగదు
బహుమతి ఇస్తానని ప్రకటించారు.

కార్టూనిస్టులే కుటుంబ సభ్యులని, అందుకే వారి సమక్షంలో చేసుకుంటున్నారని కె.వి. రమణ తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ, శ్రీమతి రాము దంపతులను ముఖ్య అతిథులు సత్కరించారు.

ప్రముఖ సంస్థలు నిర్వహిస్తున్న పత్రికలే కరోనా కాలంలో తెరమరుగు అయిన నేపథ్యంలో ‘హాస్యానందం’ మాత్రం ఆగకుండా రావడం అభినందనీయ మంటూ శ్రీ కె.వి. రమణ ప్రశంసించారు.

మరో ముఖ్యఅతిథి యండమూరి వీరేంద్రనాథ్ ‘హాస్యానందం’ పత్రిక తనకెంత ప్రత్యేకమైనదో వివరించారు. తను ఈ మధ్యకాలంలో చదివే ఏకైక పత్రిక హాస్యానందమేనని సభికుల హర్షధ్వానాల మధ్య చెప్పారు.

కరోనా భయాన్ని లెక్క చేయకుండా ఈ వేడుకకు హాజరైన కార్టూనిస్టులను తనికెళ్ళ భరణి అభినందించారు. తలిశెట్టి రామారావు అవార్డుల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్‌లోని గొప్పతనాన్ని ప్రత్యేకంగా పేర్కొంటూ, కార్టూనిస్టు సునీలను అభినందించారు.

అచ్చంగా తెలుగు వ్యవస్థాపకురాలు భావరాజు పద్మిని, సాహిత్య పుస్తకాలను మార్కెటింగ్ చేసే రంగంలోకి తాను అడుగుపెట్టి రచయితలకు ఎలాంటి సాయం చేస్తున్నారో వివరించారు.

అనంతరం తలిశెట్టి రామారావు అవార్డు 2020 బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ప్రథమ బహుమతి పొందిన సునీల తరపున ఆమె సోదరి అవార్డును అందుకోగా, ద్వితీయ బహుమతిని మోహన్ కుమార్ స్వీకరించారు. ప్రత్యేకబహుమతికి పొందిన కార్టూనిస్టులు అర్జున్, ప్రసిద్ధ, ప్రభాకర్, రంగాచారి, ఓనావ, కృష్ణ, విజయ్, హరగోపాల్, ధీరజ, వేముల, షేక్ సుభానీ స్వయంగా ప్రశంసాపత్రాలను, నగదు బహుమతిని అందుకున్నారు.

శేఖర్ స్మారక అవార్డు2020 ను కార్టూనిస్టు కృష్ణకిశోర్ అందుకున్నారు.

దివంగత కార్టూనిస్టు గిరికి వచ్చిన బాపు రమణ పురస్కారాన్ని ఆయన కుమార్తె, అల్లుడు శ్రీమతి కిరణ్మయి, డా॥ శ్రవణ్ కుమార్ స్వీకరించారు.

ఇదే సమయంలో ఇటీవల హాస్యానందం తరపున బ్నిం నిర్వహించిన ‘బాపు సీన్ ప్లే ’ అవార్డును కాజా ప్రసాద్ అందుకున్నారు.

ఈసారి తలిశెట్టి రామారావు అవార్డులతో పాటు హాస్యానందం సౌజన్యంతో ప్రముఖ కార్టూనిస్టు బాచి, ఎస్.రమణ గార్లు నిర్వహించిన శ్రీమతి అన్నం భాగ్యవతి స్మారక పోటీలు, సోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ పోటీల బహుమతి ప్రదానోత్సవం ఇదే వేదికపై జరిగింది.



ఇటీవల కన్నుమూసిన రేఖా చిత్రకారులు శ్రీశంకర్ (బాపుగారి సోదరులు), కార్టూనిస్టు, గిరి ఆత్మకు శాంతి చేకూరాలని కార్టూనిస్టులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమాన్ని శ్రీ బి.ఎస్. శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, సత్కళాభారతి నిర్వాహకులు వందన సమర్పణ చేశారు.

**–వడ్డి ఓం ప్రకాష్ నారాయణ**

# బహుమతి గ్రహీతలు


మొదటి బహుమతి– సునీల తరపున అనీల


రెండవ బహుమతి – మోహన్ కుమార్


శేఖర్ అవార్డు –శ్రీ కృష్ణకిశోర్


బాపు రమణ పురస్కారాన్ని ఆయన కుమార్తె, అల్లుడు
శ్రీమతి కిరణ్మయి, డా॥ శ్రవణ్ కుమార్ స్వీకరించారు.


బాపు సీన్‌ప్లే అవార్డు –శ్రీ ప్రసాద్ కాజ


ప్రత్యేక బహుమతి– అర్జున్


ప్రత్యేక బహుమతి– ప్రసిద్ధ


ప్రత్యేక బహుమతి– ప్రభాకర్


ప్రత్యేక బహుమతి– రంగాచారి


ప్రత్యేక బహుమతి– ఓనావ



ప్రత్యేక బహుమతి–కృష్ణ



ప్రత్యేక బహుమతి–విజయ్



ప్రత్యేక బహుమతి–హరగోపాల్



ప్రత్యేక బహుమతి–ఎన్.ధీరజ



ప్రత్యేక బహుమతి–వేముల



ప్రత్యేక బహుమతి–షేక్ సుభాని



బాచి అవార్డు, మూడవ బహుమతి – గాయత్రి



బాచి అవార్డు, జ్యూరీ బహుమతి – ఆనంద్ గుడి



సోమయాజుల పురస్కారం, మొదటిబహుమతి – మోహన్ కుమార్



సోమయాజుల పురస్కారం, జ్యూరీ బహుమతి – ఎన్.ధీరజ

**సభకు హాజరుకాలేక పోయిన కార్టూనిస్టులకు, వారి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతి వ్యక్తిగతంగా పంపుతాము. –సం॥**



మల్లాది వెంకటకృష్ణమూర్తి

# సుందరి-సుబ్బారావు

## (వీళ్ళ పెళ్ళైంది!)

**ఇందులో జరిగిన కథ ఉండదు... అంతా జరుగుతున్న కథనే!..**
**కాబట్టి ఇక్కడ్నుంచే మళ్ళీ చదవటం మొదలెట్టేయండి!**

**షష్ఠిపూర్తికి వచ్చిన తనకి పరిచయం లేని వ్యక్తిని సుబ్రావ్ అడిగాడు.**

**"మీరు ఎవరో తెలుసుకోవచ్చా?"**

**"మీరు నా పేరు మీ భార్య చెప్పగా చాలా సార్లు విని ఉంటారు."**

**"ఎవరు మీరు? మీ పేరు?"**

**"నా పేరు సింగినాదం. తను నన్ను చేసుకుని ఉంటే చాలా సుఖపడేదని మీ భార్య చాలా సార్లు మీతో చెప్పి ఉండాలి?"**

**"ఓ! మీరేనా? అవును." సుబ్రావ్ చెప్పాడు.**

**"మీ భార్య ఏది?" సుబ్రావ్ ఆసక్తిగా అడిగాడు.**

**"నా బెస్ట్ ఫ్రెండ్‌తో లేచిపోయింది."**

**"ఎవరతను? క్లాస్ మేటా? కొలీగా?" సుబ్రావ్ అడిగాడు.**

**"తెలీదు. నేను ఎన్నడూ అతన్ని చూడలేదు." సింగినాదం వివరించాడు.**

**షష్ఠిపూర్తి** రాత్రి సుబ్రావ్ చెప్పాడు.

"సుందూ! మనిద్దరికీ పెళ్ళై ముప్ఫై ఏళ్ళు దాటింది. ఇంతదాకా ఎప్పుడూ నువ్వు నా పక్కనే ఉన్నావు. నా పెళ్ళైన నాలుగో నెల్లో నాకు మలేరియా వస్తే నాకు నయమయ్యేదాకా నా పక్కనే ఉన్నావు. ఆ తర్వాతి సంవత్సరం నిచ్చెన మీంచి పడి కుడి చేయి విరిగితే అన్నం కలిపి నోట్లో పెట్టేదానివి. పిల్లలు పుట్టి ఖర్చులు పెరిగి జీతం చాలక సతమతమైతే నువ్వు నా పక్కనే ఉండి ధైర్యం చెప్పేదానివి. పెద్ద నోట్లు సకాలంలో మార్చుకోనప్పుడు కూడ నువ్వు నా పక్కనే ఉన్నావు. మన ఇంట్లోని సగ భాగాన్ని అమ్మాల్సి వచ్చినప్పుడు నువ్వు నా పక్కనే ఉన్నావు" అని గట్టిగా ఊపిరి పీల్చుకుని సుబ్రావ్ పూర్తి చేసాడు.

"అన్ని కష్టాల్లో పక్కనే ఉన్న నువ్వు నాకు బేడ్‌లక్‌వి సుందరి. ఉట్టి బేడ్ లక్‌వి. ఇప్పుడైనా దూరంగా వెళ్ళు."

**సుబ్రావ్** తోడల్లుడు తాతబ్బాయికి హార్ట్ ఎటాక్ వచ్చింది. కొన్ని వారాలు పక్క మీదే విశ్రాంతి తీసుకున్నాడు.

ఓ రోజు డాక్టర్ వచ్చి చెప్పాడు.

"మీకో గుడ్ న్యూస్. బేడ్ న్యూస్."

"ముందు గుడ్ న్యూసేమిటో చెప్పండి డాక్టర్." ఆయన కోరాడు.

"మీ ఇ.సి.జి చూసాను. నేనిచ్చిన మందుల తో మీ ఆరోగ్యం ఎంతో కోలుకుంది. ఇంక బెడ్‌రెస్ట్ కాని, వీల్ చెయిర్ కాని మీకు అవసరం లేదు. కనీసం ఇంకో పాతికేళ్ళు బతుకుతారు."

"ఐతే ఇంక బేడ్ న్యూస్ ఏముంటుంది?"

"మీ ఆవిడ మీ వైద్యానికి నన్ను తీసేసి కొత్త డాక్టర్ని పెట్టింది. అతను నిన్ననే ఎం.బి.బి. యస్ పాసయ్యాడు." డాక్టర్ చెప్పాడు.

**"మీ** వారి బిపి నార్మల్‌కి వచ్చే దాకా మీరు మౌనం పాటించాలి." డాక్టర్ జేజెమ్మతో చెప్పాడు.

"అదేం మందు?"

"అది మందు కాదు. ఆ రోగానికి కారణం." డాక్టర్ వివరించాడు.

**తాతబ్బాయికి** ఆపరేషన్ అయాక జేజెమ్మ అతన్ని చూడటానికి హాస్పిటల్‌కి వెళ్ళింది. మత్తుమందు కొద్దిగా తగ్గడంతో కళ్ళు తెరిచి తన భార్య వంక చూసిన అతను చెప్పాడు.

"నువ్వు అప్సరసలా ఉన్నావు."

ఆ మాటలకి ఆమె పొంగిపోయింది.

తాతబ్బాయి మళ్ళీ మత్తులోకి వెళ్ళిపోయాడు. కొద్ది నిమిషాల తర్వాత అతనికి మళ్ళీ మెలకువ వచ్చింది.

"నిజంగా నేను అందగత్తెనా?" ఆనందంగా అడిగింది.

"ఊహు."

"మరా మాట ఇందాక అన్నారే?"

"మత్తు మందు పూర్తిగా దిగిపోయింది." పక్కన ఉన్న ఎనస్థిస్ట్ చెప్పాడు.

**ఎనస్థీషియా** ప్రభావం పోయి తాతబ్బాయి క్రమంగా మెలకువ రాసాగింది.

తన భర్తతో జేజెమ్మ సరదాకి ఇలా చెప్పింది.

"మీరు స్వర్గంలో ఉన్నారు."

"అబద్ధం."

"నా మాట ఎందుకు నమ్మరు?"

"నువ్వు నా పక్కన ఉంటే అది స్వర్గమెలా అవుతుంది?" ఆయన ప్రశ్నించాడు.

**"నేను** ఇంకా ఎంత కాలం జీవిస్తాను?... నిజం చెప్పండి డాక్టర్." తాతబ్బాయి అడిగాడు.

"చెప్పడం కష్టం. కాని ఓ సలహా. టివిలో ఇవాళ మొదలయ్యే ఏ సినిమా చూడకండి. పూర్తి చేయలేరు." డాక్టర్ జవాబు చెప్పాడు.

**జేజెమ్మ** భర్త తాతబ్బాయి మరణించాక అతని పెద్ద కొడుకు అస్సాం నించి వచ్చే దాకా శవాన్ని ఉంచారు. శవసంస్కారం అయ్యాక ఆ రాత్రి కొడుకు తన చెల్లెల్ని అడిగాడు.

"నాన్న బతికుండగా ఇంకోసారి చూడలేక పోయాను. ఆయన మరణించబోయే ముందు నా గురించి ఏమైనా అడిగారా?"

"ఉహు. అమ్మ పక్కనే ఉంది. దాంతో ఒక్క మాట కూడా మాట్లాడకుండా పోయారు."

**పిండం** పెట్టాక ఓ కాకి దాని దగ్గరకి వచ్చి, జేజెమ్మని చూసి పారిపోసాగింది.

అది గమనించిన ఆమె కొడుకు చెప్పాడు– "అమ్మా! కాకి రూపంలోని నాన్న నిన్ను చూసి భయపడు తున్నాడు."


పిండం దగ్గర నించి కొడుకు తల్లిని దూరంగా తీసుకు వెళ్ళగానే కాకి వాలి శుభ్రంగా పిండం తిని ఎగిరి పోయింది.

"నీతి: చనిపోయాక కూడా భర్తలు తమ భార్యలకి భయపడతారు." పురోహితుడు చెప్పాడు.

**తన** తోడల్లుడు చితాభస్మంతో రైల్లో తోడుగా కాశీకి సుబ్రావ్ కూడా వెళ్తున్నాడు.

తన భర్త మరణం గురించి తమలా వచ్చే ప్రయాణీకురాలిని జేజెమ్మ అడిగితే చెప్పింది.






"మా వారు బోండాలు కోయాలని ఇంటి వెనుక కొబ్బరి చెట్టెక్కారు. అక్కడి నించి పడి మరణించారు."

"అరెరె! అప్పుడేం చేసారు మీరు?" తోటి ప్రయాణీకులు అడిగారు.

"ఏం చేస్తాను? ఈ రోజుకి ఇంతే అనుకుని పొట్లకాయ కూరలో ఎండు కొబ్బరి వేసాను." ఆమె చెప్పింది.

**రైల్లో** ఓ సినిమా గేయ రచయిత వైరాగ్యాన్ని తెలుగు సినిమా పాటల ద్వారా బోధించాడు.

10 ఏళ్ళప్పుడు– పిల్లలూ దేవుడూ చల్లని వారే.

20 ఏళ్ళప్పుడు– పెళ్ళికళ వచ్చేసిందే బాలా.

30 ఏళ్ళప్పుడు– నాకొక శ్రీమతి కావాలి.

40 ఏళ్ళప్పుడు– సంసారం... ఒక చదరంగం.

50 ఏళ్ళప్పుడు–జన్మమెత్తితిరా...అనుభవించితిరా.

60 ఏళ్ళప్పుడు–అంతర్యామి... అలసితి, సొలసితి.

70 ఏళ్ళప్పుడు– భుజం మార్చుకోమంటుంది.

**కాశీలో** సోది చెప్పే ఆమె తారస పడటంతో తన భర్త ఆత్మని సుందరి అక్క జేజెమ్మ కాంటాక్ట్ చేసింది.

"మీరు ఆనందంగా ఉన్నారా?" అడిగింది.

"ఆహా! బాగా ఆనందంగా ఉన్నాను." తాతబ్బాయి చెప్పాడు.

"ఇక్కడ కన్నా ఎక్కువ ఆనందంగా ఉందా అక్కడ?"

"నేను నీతో ఉన్నప్పటికన్నా ఎక్కువ ఆనందంగా ఉన్నాను." జవాబు వచ్చింది.

"అది స్వర్గమా?"

"కాదు. నరకకూపం." తాతబ్బాయి జవాబు.

**"నేను** మీకు కనిపిస్తున్నానా?" తాతబ్బాయి అడిగాడు.

"కనిపిస్తున్నారు." జేజెమ్మ చెప్పింది.

"ఎలా?"

"దెయ్యంలా. నేను?" జేజెమ్మ అడిగింది.

"కనిపిస్తున్నావు."

"ఎలా?"

"అప్పుడూ, ఇప్పుడూ ఒకేలా... దెయ్యంలా." తాతబ్బాయి చెప్పాడు.

**"నేను** పోతే ఆ రాత్రి మీరు ఏం చేస్తారు?" సుందరి అడిగింది.

"ఓ కుక్కని, ఓ పిల్లిని కొని తెచ్చుకుంటాను." సుబ్రావ్ వెంటనే జవాబు చెప్పాడు.

"దేనికి?"

"లేకపోతే ఇల్లు నిశ్శబ్దంగా ఉండి, నువ్వు లేని భావన కలుగుతుంది." సుబ్రావ్ వివరించాడు.


**కాశీ** రైల్వే స్టేషన్‌లో ఈ బోర్డ్ సుబ్రావ్‌కి కనిపించింది.

*ప్రతీ సంవత్సరం సన్యాసుల సంఖ్య పెరుగుతోంది. మీ భర్తలని ప్రేమగా చూసుకోండి.*

*–కాశీ మునిసిపాలిటీ*

**రైల్లో** తిరిగి వెళ్తూ సుబ్రావ్ ఇండియాలోని గట్టి వివాహ బంధం గురించి పొగుడుతూ ఓ జోక్ చెప్పాడు.

"నేను అమెరికాలో విన్న ఓ జోక్ గుర్తొ



స్తోంది. హాలీవుడ్ ఏరియాలోని ఓ ఖరీదైన స్కూల్లో చదివే ఇద్దరు ఆడ పిల్లలు మాట్లాడు కుంటున్నారు. మొదటి పిల్ల చెప్పింది.

"నాకో కొత్త నాన్న వచ్చారు. మా అమ్మ మళ్ళీ పెళ్ళి చేసుకుంది."

"అలాగా? ఆయన పేరు?" రెండో పిల్ల అడిగింది.

"హేరీ థామస్."

"ఓ! ఆయన మంచాయన. నువ్వాయన్ని ఇష్టపడతావు." మొదటి పిల్ల చెప్పింది.

"ఆయన నీకు తెలుసా?"

"తెలుసు. క్రితం సంవత్సరం ఆయన నా నాన్నే.' అని రెండో పిల్ల చెప్పింది."


**"అవును.** అప్పుడు నేను విన్న ఇంకో జోక్ కూడా నాకు గుర్తొస్తోంది. 'నా పిల్లలు, నీ పిల్లలు కలిసి మన పిల్లల్ని కొడుతున్నారు' అని ఓ హాలీవుడ్ స్టార్ తన హాలీవుడ్ హీరో భర్తతో చెప్పిందిట." సుందరి కూడా చెప్పింది.

**"ఈ** వయసులో మీ వారితో తోట పనిని ఎలా చేయిస్తున్నావే?" సుందరిని చూడటానికి వచ్చిన మిత్రురాలు దోమ ప్రశ్నించింది.

"మీరు తోట పని చేయకండి. వయసు పై బడింది అని చెప్పాను." సుందరి జవాబు చెప్పింది.

**ఫోన్** మోగింది. రిసీవర్ అందుకున్న మనిషి చెప్పాడు.

"హలో!"





"ఈ నంబర్ ఎవరిది?" అవతల నించి ఓ ఆడకంఠం అడిగింది.

"ఇది పంచాయితీ ఆఫీస్ అమ్మా!... మీకు ఎవరు కావాలి?"

"ఎవరూ అక్కర్లేదు. మా ఆయన జేబులో ఈ ఫోన్ నంబర్ ఉన్న కాగితం కనపడితేనూ." చెప్పి సుందరి ఫోన్ పెట్టేసింది.

**అరవై** రెండేళ్ళ సుబ్రావ్ ఏదో చదువుతూ సిగ్గుపడటం చూసిన సుందరి అతను వెళ్ళాక ఆ కాగితం ఏమిటా అని చూసింది.

'నువ్వు దేవతవి' అని పెళ్ళైన కొత్తల్లో సుబ్రావ్ ఆమెకి రాసిన ఉత్తరం అది.




**సుబ్రావ్‌కి** నీరసం అధికంగా ఉండటంతో డాక్టర్ అతన్ని చూడటానికి ఇంటికి వచ్చాడు.

అతన్ని పరీక్షించాక డాక్టర్ సుందరితో చెప్పాడు.

"మీ ఆయనకి ఆరోగ్య సమస్య ఏం లేదమ్మా. ఇకనించి మీరు కొన్ని పనులు చేయాలి... ఉదయం నిద్ర లేవగానే వారికి బ్రేక్‌ఫాస్ట్ పెట్టండి. పక్కింటికి వెళ్ళి ముచ్చట్లు పెట్టకుండా ఆయనకి టైంకి భోజనం పెట్టండి. ఊరికే నగలు, చీరలు అని చంపకండి... టివిలో ఆయన్ని రోజుకోసారైనా న్యూస్ ఛానల్ని చూడ నివ్వండి. ఇలా ఓ నెల గడిపితే ఆయన కోలు కుంటారు."

"ఆయన ఏమన్నారు?..." డాక్టర్ వెళ్ళాక సుబ్రావ్ అడిగాడు.

"మీరు అంత త్వరగా కోలుకోలేరని చెప్పా రండి." సుందరి జవాబు చెప్పింది.

**"వచ్చే** సోమవారానికి మన పెళ్ళై నలభ య్యేళ్ళు నిండుతాయండి." సుందరి ఓ రోజు చెప్పింది.

"అవును. ఆ సంగతి నాకు గుర్తుంది." సుబ్రావ్ చెప్పాడు.

"మనం బంధుమిత్రులందర్నీ భోజనానికి పిలిచి ఓ గొర్రెని కోద్దామా?" అడిగింది.

"నలభయ్యేళ్ళ క్రితం జరిగినదానికి ఓ గొర్రెని కూడ దేనికి శిక్షించడం చెప్పు?" వెంటనే సుబ్రావ్ ప్రశ్నించాడు. **(సశేషం)**



# అల్పసంతోషులు

గొర్తి.వాణిశ్రీనివాస్- 9441345651

**“ఏవే వాణీ!... నీ మొహం అంతలా వెలిగిపోతోంది... ఏవిటీ సంగతి?” అడిగిన భారతి మొహంలోకి చూసిన వాణి ఖంగు తింది.**

**విచారానికీ విలాసానికీ మధ్యన నలిగిపోతున్నట్టు ఉంది ఆమె వదనం.**

**“నా సంగతి సరే... నువ్వు చెప్పు! అసలేం జరిగింది... మొహం అలా వాడి పోయింది?” అంది వాణీ.**

**చల్లని ఓదార్పు మాటలు వచ్చి నల్లని మేఘాల గుండెలో పిల్లగాలి సోకి భళ్ళుమని కురిసినట్టు భారతికి దుఃఖం పొంగింది.**

అల్పపీడనం వాయుగుండంగా మారి... కుండపోత వర్షం మొదలయ్యింది.

“ఇంత కష్టాన్ని నీ గుండెల్లో దాచుకున్నావా! పిచ్చిదానా...నాకు చెప్పొచ్చుగా నేను చచ్చి పోయాననుకున్నావా? ఈ పుట్టెడు దిగులుకి కారకులెవరు?

“మా శీను బావా!”

“ప్చ్! మీ బావకి అంత సీను లేదు.”

“మీ కిందింటి వాళ్ళా?”

“ఊహూ... వాళ్లసలు పైకి రారు.”

“నువ్వెవర్ని పైకి రానిచ్చావులే”

“ఏంటీ?!”


“ఏం లేదు... కథేవన్నా తన్నేసిందా?”

“నేను కథ రాస్తే నాకూ నీకూ తప్ప ఎవరి కన్నా అర్థమైందా తన్నడానికి?”

“మరెందుకు ఈ విచారం? చెప్పవే... నీ బాధను నా దగ్గర విప్పవే...”

“అది సరే నువ్వెందుకు ఇంత సంతోషంగా కనబడుతున్నావ్... అది చెప్పు ముందు.”

“అదా..ఓ గొప్ప రచయిత నా కథకు నాలుగు చప్పట్లు కొట్టి రెండు పువ్వు గుర్తులు పెట్టారు తెలుసా?” అంది వాణీ మొహం చాటంత చేసుకుని.




“ఎవరాయన?

“మన సమూహంలోనే వుంటారు... విపంచి గారనీ ఆయనే... ఇన్నాళ్లకు నా కథను గుర్తించారు.”

“వాఁ!...ఏవే...వాఁఁ!!..నా ఏడుపుకి ఆయనే కారణం... నీకు చప్పట్లు కొట్టి పువ్వు గుర్తులు పెట్టారే... నేనేం పాపం చేశానే..నాకు ఒక్క పూల గుత్తే పెట్టారే...”

“ఊరుకోవే... ఆయనదగ్గర పూలగుత్తులు అయిపోయి వుంటాయిలే... మళ్లీ ఈ సారి పెడతారులేవే...”

“అంతేనంటావా! సర్లే... ఇప్పుడేం రాద్దాం.”

“వచన కవిత రాద్దాం. మంగళవారం కామేశ్వరరావుగారు చక్కగా సమీక్షిస్తారు.”

“వా...వా...”

“మళ్లీ ఎవైంది?!”

“చూడు! శంకర్‌గారు అందరికీ చాలా బావుంది అని థంబ్ పెట్టారు.. నాకు బావుంది అనే పెట్టారే.”

“పోన్లేవే... అందరికీ పెట్టి పెట్టీ ఆయన థంబ్ నొప్పేమో. ఈసారి పెడతారులే.”

“అంతేనంటావా? హాయ్...ఇదిగో చూడు! ఉమాగాంధీగారు నా బాల గేయానికి... ‘భారతిగారూ! మీ పద గాంభీర్యం లయ విన్యా సం అద్భుతం అన్నారే... ఇదిగో చూడు!” కళ్ళు రంగు గోళీలల్లే మెరిపిస్తూ చెప్పింది భారతి.

“వాఁ!...వావా...”

“ఎవయ్యిందే వాణీ... ఇప్పటిదాకా నా వెన్ను తట్టావుగా... గాలి పోతున్న బుడగల్లే ఆ చప్పుడు ఏవిటే?”

“నేను రాస్తానే గానీ పెద్దగా పాడలేనే. నా పాట ఎవరో పీక నొక్కినట్టు వస్తుందే. ఇప్పుడు కూడా ఏడుపు పైకి గట్టిగా రావట్లేదే. ఆవిడ నన్ను వచ్చేవారం పాడమని పాడకపోతే పూల గుత్తులు, చప్పట్లు ఎమోజీలు తిరగేసి పెడతా నని సందేశం పంపారు..

ఇప్పుడేం చెయ్యనే... దేవుడా! ఇంత కష్టాన్ని తెచ్చిపెట్టావేవిటయ్యా?!...”

"ఒక పనిచేద్దామే వాణీ..నేను పాడతాను. నువ్వు పాడినట్టుగా సమూహంలో పెట్టేయ్యి. ఆవిడకు తెలీదుగా... మనిద్దరిలో ఎవరిగొంతు ఏదో... ఆవిడ నీకు పెట్టిన పూలగుత్తులు కొన్ని నాకివ్వు చాలు..."

"మంచి ఐడియా! కొమ్ముల వారు పెట్టిన చప్పట్లు కొన్ని నాకివ్వు...రాంబాబు గారు ఇచ్చే పూలగుత్తి, దణ్ణం ఒకటి నీకిస్తా... సరేనా!"


"హమ్మయ్య!....ఇప్పటికి మనసు కుదుట పడింది...ఇన్ని కష్టాలు మనం కాబట్టి ఇంత తెలివిగా తట్టుకుంటున్నాం... మిగిలిన వాళ్ళ సంగతి ఏంటో కదా పాపం! తల్చుకుంటేనే జాలేసి ఏడుపు తున్నుకొస్తోందే..."

"ఆ...అలాగే ఏడుస్తూ బుధవారం చిత్ర కవిత రాయి. దుఃఖంతో రాసిన ఏ కవితైనా ఆ రోజుకి సరిగ్గా సరిపోతుంది... ఆయన పొరపాటున ఏదన్నా గుర్తు పెడితే మనిద్దరం పంచుకుందాం"

"అయ్యో... మాటల్లో పడి వంట చెయ్యడం మార్చిపోయావే ఇప్పుడెలా మా మరిది నిన్ను తిడతాడేమోనే వాణీ..."

"ఆ...ఏం ఫర్లేదులే... ఈ పూటకి వంట చేసే పని ఉండక పోవచ్చు. నిన్న రాత్రి మీ మరిదికి రెండు కవితలు వినిపించా... ముందు ఆయన్ని స్నానాల గదిలోంచి బయటకు రానీ.. అప్పుడు గ్లాసుడు మజ్జిగ చేసి ఇచ్చానంటే విందు భోజనం పెట్టినంత తృప్తిగా ఫీలవు తారు... పాపం అల్పసంతోషి!"

"అవును! అచ్చం మనలాగే!!"



# కార్టూన్ సిసింద్రీ లాంటిది!

-కళారత్న బ్నిం

**హాస్యానందం ఫుల్‌ఫిల్లర్ కళారత్న బ్నిం గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు!**

బ్నిం కార్టూనిస్టులందర్నీ సమీకరించుకుని సంఘటిత శక్తిగా 'కార్టూన్' ఎదగాలని మొదట్నించీ భావించే స్నేహప్రియుడు. తెర వెనకే వుండే సూత్రధారి. అందుకే తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం'గా తొలి కార్టూనిస్ట్ శ్రీతలిశెట్టి రామారావు గారి పుట్టిన్రోజుని (మే 20) ప్రకటించాలని కార్టూనిస్టులందరినీ వప్పించాడు. అందుకే తన గురువు అయిన పద్మశ్రీ బాపుగారి సోదరుడు శ్రీ శంకర్‌గారితో కార్టూనిస్టుల రూపురేఖలు బొమ్మలు వేయించి సంపాదకుడిగా అక్షజ్ఞ ప్రచురణ సంస్థ ద్వారా వేయించాడు.

ఆయన పుట్టినరోజు(అక్టోబర్,28) సందర్భంగా ఇంటర్‌వ్యూలా కాకుండా ఒకే ఒక ప్రశ్నకి సమాధానమివ్వండీ... అని ఒప్పించి... హాస్యానందం ఆ ప్రశ్న సంధించింది- **'కార్టూన్ శక్తి' గురించి ఒక కొత్త కోణంలో చెప్పండి!"** అని.... దానికి సమాధానమేఈ వ్యాసం!


కార్టూన్‌కీ, సిసింద్రీకి పోలికలున్నాయని ఇంతకుముందు ఎవరూ చెప్పకపోతే ఆ క్రెడిట్ నేనే కొట్టేసినట్లు!!

కార్టూన్ కూడా-సురేకారం కలిపిన లక్ష ణాలు ఉన్నట్లు సిసింద్రీలా చురుకుగా, వేగంగా ప్రయాణించి కలవరపెడుతుంది.

కార్టూన్ కూడా-గంధకం కలిసిన సిసిం ద్రీలా జాడ్యం-వ్యాధి-జబ్బు - నివారిస్తుంది.

కార్టూన్ కూడా-నల్లటి ఇంకుతో వెలిసినట్లు సిసింద్రీ కూడా బొగ్గుతో కల్సి వెలుగుతుంది.

ఇలా కార్టూన్ గన్‌పౌడర్-సల్ఫర్- చార్కోలు కలిసిన సిసింద్రీలా-ఎవడిమీద పడిందో వాడికి ఉరుకులూ పరుగులూ కకావికలు!



వేసినవాడికి, పక్కవాడికీ పకపకలూ- వికవికలూ....

ఇలా కార్టూన్ చైతన్యాన్ని కలిగించి... జాడ్యాన్ని తొలగించి తిక్క కుదిరించటంలో ముమ్మూర్తులా సిసింద్రీయే.

పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లు పత్రిక సైజులో పావు పేజీ సైజు కూడా మించని ఈ మినీ ఆగ్నేయాస్త్రం తోక అంటుకున్న హను మంతుళ్ళా లంక కాల్చి వస్తుంది.

అయితే సిసింద్రీకి లేని ఇంకో గొప్ప లక్షణం ఒకటి కార్టూన్‌కి ఉంది-సిసింద్రీ నియంత!... అది ఒక్కసారి అంటుకుని స్పీడందుకుందంటే -ఆ 'హార్స్' పవరు 'జాకీ' మాట కూడా వినదు.

కానీ కార్టూన్‌కి- 'కార్టూనిస్టు' లక్ష్యం చూపించి నిప్పంటిస్తాడు. ఇంక దాని దారి అది చూసుకుని... దూసుకుని వెళ్తుంది.

దార్లో నవ్వించేవాళ్లని నవ్విస్తుంది... కవ్వించేవాళ్ళని కవ్విస్తుంది... ఉడికించేవాళ్ళని ఉడికిస్తుంది... ఉలిక్కిపడేవాళ్ళని ఉరకలు పెట్టి స్తుంది...

నేను ఎప్పుడో అనుకున్నాను.... రాంగ్ రూట్లో పోయేవాడికి 'కార్‌ట్యూన్' లాంటిది కార్టూన్ అని! రెండింటి పనీ వాడిని సక్రమమైన మార్గంలోకి పెట్ట డానికే - మనుషులందరికీ నీతిబోధ చేయాల్సిన వీక్నెస్సులు ఉన్నట్లే నీతులు వినేందుకు వాడు రెడీ అయి ఒప్పుకోడు -

అలాంటప్పుడు అన్యాపదేశంగా 'అబ్బే నీ గురించి కాదు రావణుడనీ...ఓ మంచి తెలివైన బ్రాహ్మణుడు... పరనారీ వ్యామోహంతో ఎలా పతనమయ్యి, చూడెలా చచ్చాడో...' అని నీతి చెప్పీ చెప్పకుండా చెప్పారు.

అలాగే దుర్యోధనుడనీ ఓ రాజులబ్బాయి కథ చెప్పి...కాబట్టి 'దురహంకారము కూడదు. పరధనం ఆశించరాదు...' అని ఇన్‌డైరెక్టుగా చెప్పారు... కాకి మీద నక్కమీద కథలల్లి పంచ తంత్రం లాంటి నీతికథలు ఆ తర్వాత కొన్నా ళ్ళకి చెప్పారు.

అలా అన్యాపదేశంగా ఇన్‌డైరెక్ట్‌గా... చెప్పడంలో కొంత ఫలితం కనపడింది.

ఇలా చెప్పీ చెప్పకుండా వ్యంగ్యంగా... చమత్కారంగా...వెటకారంగా...ఎవరికి ఏ మందు పనిచేస్తే ఆ మందు ఇవ్వాలి.

ఇలా 'నీమీద కాదులే అప్పా.....' అంటూ కొందరికి చెప్పాలి... 'నీ మీదేరా నా సన్నూ!' అని కొందర్ని తిట్టాలి.

సమాజంలో ఈ రోజు ఫేసుబుక్- వాట్సాప్ ల్లాంటి గ్రూపులు బృందగానం చేసి ఏకాభి ప్రాయం పొందటానికి, అందించడానికి రడీగా ఉన్నాయి.

ముఖ్యంగా మన కార్టూనిస్టులు ఇలా బృందంగా విరుచుకుపడిన చారిత్రాత్మక ఘట్టం ఒకటి ఇటీవల జరిగింది.

గానగంధర్వుడు బాలుగారు క్రిటికల్‌గా ఆస్పత్రిలో ఉన్నారని యావత్ప్రపంచం తల్లడిల్లు తున్నవేళ ఆయన హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికొచ్చేసారని ఒక వార్తా ఛానల్, ఆయన రాగానే పాడిన పాటతో ప్రసారం

చేసింది. అది నిజమని ఆనందించిన ఆయన అభిమానుల ఉత్సాహం ఉవ్వెత్తున ఎగిసిపడింది!

అయితే ఆ వార్త వెలువడిన సమయానికి ఇతర ఛానల్స్ ఆయన ఆరోగ్య పరిస్థితిలో మార్పు లేనట్లు ప్రకటించింది.

అంటే ఆ న్యూస్ ఛానల్ ఫేక్ న్యూస్ ప్రసారం చేసి... తమ ఛానల్ వ్యూవర్స్‌ని పెంచుకునే ప్రయత్నం చేసిందన్న మాట!

కార్టూనిస్టులందర్నీ పిలిచాను ఫేసుబుక్ ద్వారా యుద్ధం చేద్దామా 'ఆ' ఛానల్ మీద అని అడిగాను.

'చేద్దాం' అన్నారు. యువచైతన్యం రగిలింది బాలుగారి మీద విపరీతమైన ప్రేమ... వారి ఆరోగ్యం పట్ల ఆందోళనతో ఉన్న కార్టూనిస్టులు. ఈ 'జోకులాట' వార్తపై తీవ్రమైన నిరసన వ్యక్తమైంది.

దాదాపు 80 మంది తెలుగు కార్టూనిస్టులు వందలాది కార్టూన్స్ 'ఆ' టీవీ పై మహాసంగ్రామం జరిపారు.

ఈ కార్టూనిస్టుల మహాసంగ్రామం ఇంత మహోత్సాహంతో జరిపించడానికి ప్రముఖ మిమిక్రీ-వెంట్రిలాక్విస్ట్ కస్తూరి ఫణిమాధవ్ చేసిన సేవ నిరుపమానం అయింది.


హాస్యానందం మాసపత్రిక ఎప్పుడూ కార్టూనిస్టులకి ప్రోత్సాహం ఇస్తూనే వుంటుంది... ఈ 'మహా' సంగ్రామంలో పాల్గొన్న పోరాటవీరులకి హాస్యానందం రాముగారు ప్రతీ వ్యక్తి పేరునా వారి ఫోటోగ్రాఫ్‌తో అభినందన పత్రాలు డిజైన్ చేసి అందించారు.


ఈ సంఘటన తెలుగు కార్టూన్ చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా-ప్రముఖ నటులు, రచయిత, దర్శకులు తనికెళ్ల భరణి, రచయిత కాలమిస్ట్, హాస్యనటులు, గుండు సుదర్శనం, ప్రముఖ న్యాయవాది టీవీ సినీనటులు సి.వి. యల్, ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ తుర్లపాటి నాగభూషణరావు, ప్రఖ్యాత జర్నలిస్టు పత్రికారచయిత, నాగసూరి వేణుగోపాలరావు (ప్రసారభారతి), కార్టూనిస్టు నర్సింతో బాటు ఎందరో ఆత్మీయ ప్రముఖులు ఈ మహాసంగ్రామాన్ని అభినందించారు.


60 మంది పైగా ఉత్సాహంగా పాల్గొన్న జూమ్ సమావేశంలో 'కార్టూనిస్టులు' ఇది మా తొలి పోరాటం అని ఇకపై ఇలాటి ఘోర అసత్యప్రసారాలని ఎప్పటికీ సహించబోమనీ సామాజిక చైతన్యానికి కార్టూనిస్టులు ఎప్పుడూ ముందు ఉంటారని సంఘీభావంతో హెచ్చరించారు.

ఇది సిసింద్రీల వంటి చిన్న సైజు కార్టూనాస్త్రంతో ఫేస్‌బుక్ సాక్షిగా జరిగిన చరిత్రాత్మకమైన ఈ కార్యక్రమం నా జీవితంలో గడచిన మహాద్భుత ఘట్టంగా భావిస్తూ పుట్టినరోజు జరుపుకుంటున్నాను!!

# కరోనాలో దసరా





# పదహారు మిఠాయిల నోము

డా॥చివుకుల పద్మజ- 9949979660

**"నారాయణ! నారాయణ!!" బ్రహ్మలోకంలోకి ప్రవేశించాడు నారదుడు.**

**భార్య తన సరస్వతీవీణ పైన ఆలపిస్తున్న అద్భుతమైన సంగీతాన్నిఆస్వాదిస్తున్నారు బ్రహ్మగారు.**

**ఆ కృతి పూర్తి అయ్యేదాకా నారదుడు కూడా ఆ బ్రహ్మానందంలో మునిగి తేలాడు.**

"ఆహా...అమ్మా!.. సంగీతంలో నీకెవరమ్మా సాటి? మీ కుమారుడనైనందుకు కాస్తంత సంగీతసాహిత్యాలు అబ్బాయి నాకు. నా అదృష్టం!" నమస్కరించాడు తల్లితండ్రులకు.

"రా నారదా!... కూర్చో!!" ఆహ్వానించింది సరస్వతి.

మానవులంతా ఈ మధ్యన వారి కష్టాలన్నిటికి ఆ బ్రహ్మరాతే కారణం అని విమర్శిస్తూం డటంతో బ్రహ్మగారు అసలు సంగతి ఆరా తీయమని నారదునికి నిర్దేశించారు.

ఇప్పుడు ఆ పని మీదే తండ్రిగారి దగ్గరికి వచ్చాడు నారదుడు.

"ఇందాక నువ్వు చేసిన మధురపాకం అబ్బాయిక్కాస్త తీసుకురా" బ్రహ్మగారు అనటం ఆలస్యం, చేతిలో వెండిగిన్నెతో ఘల్లుఘల్లున వచ్చింది సరస్వతి.

"అమ్మో! స్వీటా.. వద్దు తల్లీ!"

"అదేమి నారదా! చాలా బాగుంది తియ్య తియ్యగా... మీ తండ్రి గారు పొద్దుటినుండి తింటూనే ఉన్నారు" అన్నది సరస్వతి.

"అందుకే వద్దమ్మా...నాకు డయాబెటిస్" చెప్పాడు నారదుడు దిగులుగా.

"అదేమిటి?" ఆశ్చర్యపడింది సరస్వతి.

"అదేనమ్మా!..మధుమేహం. ఒక వ్యాధి... అది వున్నవారు తీపి తినకూడదు. కొంతకాలం పాటు భూలోకం వెళ్ళొచ్చాను కదూ!.. దాని ఫలితం ఇది" వివరించాడు నారదుడు.

"అయితే ఇది మీ తప్పన్నమాట. మానవుల్ని సృష్టించేప్పుడు ఈ వ్యాధి పెడుతున్నారన్నమాట పాపం స్వీట్లు తినకుండా!" భర్తని నిలదీసింది సరస్వతి.

"రామ..రామ..నాకేం తెలీదు!" తత్తరపాటు పడ్డారు బ్రహ్మగారు.

"తండ్రి గారి తప్పేమి లేదమ్మా! అంతా ఆ మానవుల స్వయంకృతాపరాధం. భూలోకంలో సగం మందికి ఇదే వ్యాధి" నారదుడు వెనకేసు కొచ్చాడు తండ్రిని.

"అయితే విధిరాతలో లేని జబ్బు తెచ్చు కుంటున్నారన్నమాట మానవులు...ఎలా?" ఆశ్చర్యపడింది సరస్వతి.

"అక్కడ జీవన విధానం అలా ఉందమ్మా. అందరికీ ఉద్యోగాలు, వ్యాపారాలు.. వాటికై ఉరుకులు, పరుగులు. ఆఫీసుల్లో టెన్షన్లు, ఇళ్లల్లో టెన్షన్లు... భార్యాపిల్లలు, పిల్లల చదువులు... ఒకటా!.. పైపెచ్చు పంచదార ఫ్యాక్టరీలు కట్టాక అందరూ బెల్లం వాడటం మానేసి తెల్లటి మెరిసే పంచదార తినటం. ఒంటికి ఎక్సర్సయిజ్ లేదు. అర్థరాత్రిళ్ళ దాకా మేలుకోవటం... పొద్దున్న లేటుగా లేవడం... లేత ఎండ పడకపోవడం.. పెరుగు ఫ్రిజ్జులో రోజుల తరబడి పెట్టుకుని చల్లగా తినటం... వీటన్నిటి ఫలితం-ముప్పయి ఏళ్లకే మధుమేహం. నోరు కట్టుకోకపోతే అది కాస్తా ముదిరి... కిడ్నీలు దెబ్బతిని...ఎందుకులే... ఏడిపించి, ఏడిపించి నిదానంగా చంపుతుంది ఆ వ్యాధి. ఇంతకాలం అక్కడ ఉండి వాళ్లలాగే బతికాను చూడండీ...అదీ నా ఖర్మ! నాక్కూడా వచ్చింది." మొత్తుకున్నాడు నారదుడు.


"ఏమండీ!... ఏం మాట్లాడరు?... దీనికి ఉపాయమేం లేదా?" భర్తనుద్దేశించి గద్దించింది సరస్వతి.

"లేకేం!" బ్రహ్మగారి ఉవాచ.

"అదేదో త్వరగా చెప్పండి. అసలే ముల్లో కాలు తిరిగేవాడిని. ఆట్టే నోరు కట్టుకోలేకుండా వున్నాను" ఆత్రపడ్డాడు నారదుడు.

"అయితే .. అందరూ ఒక్కసారి అటు భూలోకంకేసి చూడండి"

✦✦✦





సంక్రాంతి పండగ...

అందరి ఇళ్లలోనూ పిండివంటల ఘుమ ఘుమలు.

గోపాల్ ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి కృష్ణవేణి పక్కింటి, ఎదురింటి ఆడవాళ్ళ సహాయంతో అరిసెలు అవలీలగా చేసి పడేసింది పెద్ద పెద్ద స్టీల్ టిఫిన్ల నిండా. నేతి అరిసెలు, నువ్వులు అద్దినవి, అద్దనివి, బెల్లం అరిసెలు, పంచదార అరిసెలు... రక రకాలు.

ఇంకేం! ఒక పట్టు పట్టాడు గోపాల్ పిల్లలతో పోటీ పడి మరి.

ఎలా అంటే... అరిసెల అన్నం, అరిసెల పప్పు, అరిసెల కూర, అరిసెల పచ్చడి, అరిసెల పులుసు... ఈ లెవెల్లో డబ్బాలన్నీ ఖాళీ అయ్యేదాకా.

తర్వాత విపరీతమైన దాహం మొదలైంది గోపాల్ కి.

ఒకటే నీళ్లు తాగడం, బాత్రూంకి పరిగెత్తడం.

"అరిసెల వల్ల లేండి!" అని తీసిపారేసింది కృష్ణవేణి.

ఆఫీసులో గోపాల్ కొలీగ్ భాస్కర్ మాత్రం–

"ఎందుకైనా మంచిది, ఒకసారి షుగర్ టెస్ట్ చేయించు." అని సలహా పారేశాడు.

సరేనని ఇంటి దగ్గరున్న హాస్పిటల్ ల్యాబ్‌లో టెస్ట్ ఇచ్చి వచ్చాడు గోపాల్.


ఆ సాయంత్రం ఫోన్ చేస్తే రిపోర్ట్ లో షుగర్ ఉందని వచ్చిందని, డాక్టర్ గారు కాన్ఫరెన్స్‌కి వెళ్లారు... అయిదు రోజులు ఆగి రండి అని చెప్పారు.

ఈ లోపు షుగర్ గురించి గూగుల్‌లో వెతికి, అంతా చదివి ఒకటే దిగులు పెట్టుకున్నాడు గోపాల్.



# మన జనాలు

..హరగోపాల్...




తీపి వస్తువులు తినకూడదని, ఏదైనా మితంగా తిని రోజూ వాకింగ్ చెయ్యాలని... షుగర్ ఎక్కువైతే కిడ్నీలు, కళ్ళు, నరాలు దెబ్బ తింటాయని... అన్నీ చదివి ముందు భయపడి పోయాడు... తరువాత తిండి మీద దిగులు పెట్టుకున్నాడు... స్వీట్లు చూసి బాధ పడి పోతున్నాడు.

వాసన కూడా చూపించట్లేదు భార్య.

తినే తిండి మీద అన్నిరకాల ఆంక్షలు మొదలైనాయి... నిండా నలభై ఏళ్ళు కూడా రాక ముందే వచ్చిందే ఈ షుగరు అని ఏడు పొక్కటే తక్కువ గోపాల్‌కి.

మర్నాడు పక్కింటి పిన్నిగారు కృష్ణవేణితో బాతాఖానీ వేస్తోంది–

"మా అబ్బాయికి చిన్నప్పుడు ఒకటే జ్వరం తిరగపెడుతుంటే పదహారు ఫలాల నోము చేశాను... అంతే టక్కున పిల్లాడికి బాగై పోయింది... మనం ఎంత పెడితే అంత మనకి అని ఊరికే అనలేదు పెద్దలు."

పడుకుని పైకప్పుకేసి దీర్ఘంగా చూస్తున్న వాడల్లా టక్కున లేచి కూర్చున్నాడు గోపాల్.

అర్జెంటుగా ఆ నోము గురించి వెతికేశాడు ఇంటర్నెట్ లో. 'ఓహో!... పోయిన జన్మలో నేను ఎవరికీ సరిగ్గా స్వీట్లు పెట్టలేదన్నమాట... అందుకే నాకీ జబ్బు. అలాంటి నోము నేనూ చేస్తే?'... తలపోశాడు.

వెంటనే 'పదహారు మిఠాయిల నోము' అని ఒకటి రచించటమేమి, కృష్ణవేణి చెవిలో వూదటమేమి... వెంటనే రంగం సిద్ధమై పోయింది.

స్వగృహ స్వీట్స్‌కి వెళ్లి ఆర్డర్ ఇచ్చేశాడు...

జాంగ్రీ, జిలేబి, మైసూరుపాకం, జీడిపాకం, బూందిలడ్డు, సున్నుండలు, కజ్జికాయలు, పాల కోవా, కాజాలు, బాదుషాలు, రసగుల్లా, కొబ్బరిలౌజు, హల్వా, పూతరేకులు, రస గుల్లాలు, గులాబ్జామూన్లు....

అన్నిటినీ చూసి నోరూరిపోయి, ఇదే ఆఖరు సారి అనుకుని రకానికొకటి నోట్లో వేసు కున్నాడు అక్కడికక్కడే.

మర్నాడు చుట్టుపక్కల మగవాళ్ళందరిని కూడేసి, పదహారు స్వీట్స్ వాయనాలిచ్చాడు.

'బాగుంది... పోతు పేరంటం వరస' మూతి తిప్పింది కృష్ణవేణి.


అమ్మలక్కలందరూ ముక్కున వేలేసు కున్నారు. పిల్ల గ్యాంగ్ మాత్రం ఎగిరి గంతు లేశారు ఈ మిఠాయిలు చూసి.

మర్నాడు డాక్టరు గారు వచ్చారని తెలిసి హాస్పిటల్‌కి వెళ్ళాడు గోపాల్.

రిపోర్టులు చూస్తే అందులో షుగర్ లేదని వుంది. ఇదేంటని గట్టిగా అడిగితే–

"ఆ రోజు పొరపాటున మా అసిస్టెంటు తప్పు చెప్పాడు" అని గొణిగాడు ఆ ల్యాబ్ ఇంఛార్జి.

అసలు సంగతేంటంటే ఆ రోజు పి. గోపాల్ బదులు బి.గోపాల్ రిపోర్ట్ చెప్పాడన్నమాట



ఆ లాబ్ అసిస్టెంటు.

"యాహూ"... రిపోర్ట్ గాలిలో ఎగరేసి, తానొక గంతేసి, కింద పడి, మీద పడి, గిల్లుకుని, చెయ్యి నెప్పెట్టి, ఆశ్చర్యంవల్ల కలిగిన ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయి ఇల్లు చేరుకున్నాడు గోపాల్.

'ఇదంతా పదహారు మిఠాయిల నోము ఫలితమే గాని మరియొకటి కాదు' అని మురుసుకుంటూ.

✦✦✦

"చూశారుగా! ఆ గోపాల్ కథ... ఎవరైతే పై కథ చెప్పుకుని, పదహారు మిఠాయిలు ఆ విధంగా పంచుతారో వారి దేహాన్ని మధుమేహం పీడించదు. అయితే చిన్న మార్పు వుంది. ఆ మిఠాయిలు కాస్త బీద వాళ్లకు గానీ, అనాథ పిల్లలకు గానీ పంచాలి. కనుక నారదా! ఈ వివరం మనుష్యులకు తెలియజేయి. అన్ని పత్రికల్లోనూ, పేపర్లలోనూ వేయించు!!" ఉపదేశించారు బ్రహ్మగారు.

"అలాగే తండ్రీ!" ఫోను తీసుకుని టిక్కుమ్...టిక్కుమ్ లాడించాడు నారదుడు.

"అదేమిటి నారదా?" ప్రశ్నించింది సరస్వతి.

"సెల్ ఫోన్ తల్లీ! ఈ రోజుల్లో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా సూపర్ ఫాస్ట్. వాట్సాప్‌లో పెట్టా!.. ఇక చూడండి ఒక్కరోజులో ప్రపంచం అంతా తిరుగుతుందీ వార్త, మరిన్ని రంగులు పులుముకుని మరీ" చిద్విలాసంగా చెప్పి... "ఇంక నాకు సెలవిప్పించండి!" అన్నాడు నారదుడు.

"ఏమి అంత తొందర నారదా! ఇంకేమైనా విశేషాలు చెప్పు!" ఆపబోయారు బ్రహ్మగారు.

"ఇంకెప్పుడైనా చెప్తా! ఇప్పుడు అర్జెంటుగా నేను కూడా పదహారు మిఠాయిల నోము నోచుకోవాలి. బ్రహ్మచారిగాడ్ని, నాకు ఎవరు చేసి పెడతారు స్వీట్లు? స్వర్గలోకం వెళ్లి నలభీముల్ని పట్టుకోవాలి!!" వడివడిగా నిష్క్రమించాడు నారదుడు.









## ఆఫీస్ టూన్స్

nagisetty..









## కార్టూనిస్టు ‹చక్రవర్తి› ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు



✦ అర గుండుకే అంత పాపులారిటీ ఉంటే...పూర్తి గుండుకి ఎంత..?

**ఆ అరగుండు... జంధ్యాలగారు గీ(తీ)సింది... అందుకే అంత పాపులారిటీ వచ్చింది! ఈ గుండులన్నీ ఎవడికి వాడు గీసుకున్నవి... అందరికీ అదే మిగిలింది.**




✦ మీరు జియాలజీలోనో... బయాలజీలోని డా(క్టా)రు కదాని తెలీక...బాబ్బాబు కరోనాకు మందిద్దురూ... అని ఎవరూ మీ వెంట పడలేదా అండీ?


**ఈ 'జీ' ల సంగతి ఎలా ఉన్నా... హ్యూమరాలజీలో డాక్టర్‌నని తెలిస్తే... కరోనాకి కామెడీయే మందనీ... ఇమ్యూనిటీకి... ఇకఇక లు పకపక లాఫింగ్స్, జోకింగ్సే మెడిసిన్ అని తెలిసి వెంటపడేవారు.**






✦ రావణబ్రహ్మగా మీతో సినిమా తీయాలి...పదీ...గుండుతలలేనా.. విగ్గులు పెట్టమంటారా..?

**పదీ గుండ్లే అయితే... గొరగడానికి అయిపోద్ది... గుడివాడ నుంచి తెచ్చిన బడ్జెట్ మొత్తం! గుద్దిన కరెన్సీ అయితే ఓకే గానీ... గడించిన డబ్బు అయితే దప్పు అయిపోద్ది! ఆలోచించుకుని ఫ్లాప్‌కి క్లాప్ కొట్టండి... రిలీజ్ చేసి అజ్ఞాతవాసంలోకి వెళ్ళండి... సద్దుమణిగాక జనంలోకి రావచ్చు!**





✦ తుమ్మితే చిరంజీవ... అంటారు... మరి ఇప్పుడు దగ్గితే...?

**అప్పుడు 'చిరంజీవ' అన్నా... ఇపుడు మాత్రం తుమ్మినా, దగ్గినా 'సజీవ'...'సజీవ'... అంటున్నారు! (కరోనా టైం కదా?... బతికుండి బలుసాకు తినమని బ్లెస్సింగన్న మాట!)**

✦ దేశ ఆర్థికవ్యవస్థను...మోస్తున్న మా మందు బాబులకు... గాంధీ జయంతినాడు... మీ సందేశం...?

**ప్రశ్నల నిండా 'చుక్కలు' చూసినపుడే అర్థమయిందిలెండి... మోస్తున్నది మీరేనని!!... ఎవరికో తెలిసాక కూడా ఎలా ఇస్తాననుకున్నారు సందేశం?... 'జయంతి' తెల్సుగానీ 'గాంధీ' ఎవరు? అని వాళ్ళు అడిగితే నా పరిస్థితి ఏంటీ?!**



✦ పురాణాల్లో ..ఎంత వెతికినా.. కార్టూనిస్ట్ ఎవ్వరూ... కన్పించలేదండీ... మీకెవరయినా... అనిపించారా...?


**ఇంట్లో కూచుని పురాణాల్లో వెతికితే కనిపించరు... కార్టూనిస్టులు! హాస్యానందం సభలకి వస్తే కనిపిస్తారు!!**






✦ మీరు హాస్యం అనే డ్రగ్స్‌ని ప్రేక్షకులకి సప్లై చేస్తున్నారని... కంప్లైంట్ వచ్చింది... మీ రియాక్షన్ ఏమిటీ...?

**కంప్లైంట్ రావడానికి అదేమన్నా 'షుగరా?'... 'డ్రగ్'...! వస్తే గిస్తే రియాక్షన్, తీసుకున్నవాడికి వస్తుంది... సప్లై చేసినోడికి కాదు!!**




✦ సినిమా వేషాలకి... దసరా వేషాలకి... ఏదైనా సంబంధం... ఉంది అంటారా...?

**ఇవి 'చుక్కలతో' వేషాలు... అవి 'చుక్కేసి' వేషాలు! (మీరు ప్రశ్నలన్నీ చుక్కల్లో అడుగుతున్నపుడు నేనూ చుక్కల్లోనే చెప్పాలిగా)**




✦ కమెడియనా... కార్టూనిస్టా... ఎవరు... నవ్వుల సామ్రాజ్య చక్రవర్తి?

**స్వయంగా పేరే 'పద్మశ్రీ' అని పెట్టుకున్నట్టు... పేరే 'కార్టూనిస్టు చక్రవర్తి' అని పెట్టుకున్నారుగా... ఇంకెందుకు 'డాట్స్'లో 'డౌట్స్?!'**





✦ కార్టూనిస్ట్ దినోత్సవం సభకు హాజరయ్యి... రిటర్న్‌లో డ్రంక్ & డ్రైవ్‌లో ఆగాల్సి వస్తే... ఏం చెప్తారు...?

**ఈ కిక్కు కార్టూన్లదే గానీ... కాక్‌టెయిల్‌ది కాదని చెప్తా!... అయినా నేనెందుకు చెప్పాలి?... డ్రైవ్ చేసే 'చక్రం'వర్తే చెప్పుకుంటాడు.**



✦ హాస్యాన్ని ఆనందంగా సేవించమని... మా'రాము' చేసే ఆయన... వచ్చే జన్మలో...?

**నవ్వేవాడు... నవ్వించేవాడు ఉన్న హా(స్య)యి సామ్రాజ్యానికి... చక్కెరవర్తి అవుతాడు.**






✦ ఇంటి బాధ్యతలు చూస్తుండే భర్తను మిస్టర్ పెళ్ళాం చేసేసారు. మరి పక్కింటి బాధ్యతలు కూడా 'చూసే' (శ్రీ)వారిని?

**పక్కింటి బాధ్యతల్ని చూస్తే ఫర్లేదు... పక్కింటి భార్యల్ని కూడా చూస్తేనే ఇబ్బంది... అప్పుడు వారిని శ్రీవారు అనరు... ఛీ...వారు అంటారు!**



✦ అయ్యా.. మొన్న తమరు తిరుమలలో కలుద్దాం అన్నారు...అక్కడ మిమ్మల్ని గుర్తు పట్టలేక పోయాను. ఫీల్ అయ్యారా..?

**మీరు నన్ను (జనంలో) గుర్తు పట్టనిది వెళ్ళేటపుడో... వచ్చేటపుడో... చెపితే, నేను ఫీలయ్యానో లేదో చెప్తా!**

# ప్రతి రచనలోనూ ఒక సందేశం ఉండాలి!

-కె.బి.కృష్ణ

**మినీ కథల స్పెషలిస్ట్... హాస్యకథల కాలమిస్ట్.... అవార్డులకు కేరాఫ్ అడ్రస్... 75 సంవత్సరాల వయసూ... 40 సంవత్సరాల సాహితీ యశస్సూ... వెరసి కె.బి.కృష్ణ. ఈ సీనియర్ రచయిత మనోభావాలు ఈనెల హాస్యానందం పాఠకులకు ప్రత్యేకం.**

**✦మీ వ్యక్తిగత పరిచయం....**

రాజమహేంద్రవరంలో 1944 లో దీపావళి అమావాస్య నాడు, కాకరపర్తి శ్రీశైలం, సూరమ్మ గార్లకు 12వ సంతానంగా జన్మించాను. పది సంవత్సరాల వయసులో అమ్మా నాన్నా నన్ను వదిలేసి వెళ్లిపోయారు. ఇద్దరు అన్నయ్యలు, ఇద్దరు అక్కలు, చివరగా మూడో అన్నయ్య తరువాత నేను. ఇదీ వరుస.

**✦మీ చదువు సరస్వతుల గురించి చెప్పండి?**

ఏడవతరగతి వరకూ రాజమండ్రి జాంపేట యూ.ఎల్.సి.ఏం స్కూల్ లోను, తరువాత ఎస్.ఎస్.ఎల్.సి వరకు దానవాయిపేట మునిసిపల్ హై స్కూల్ లోను, ఆ తరువాత పి.యు.సి గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలోను చదివాను.

1964 లో జీవనపోరాటం మొదలైంది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో రోజు వారీ కూలిగా మా చిన్న బావగారి సహాయంతో చేరి, నెమ్మదిగా టైపురైటింగ్ నేర్చుకుని కుర్చీలోకి బదిలీ అయి, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమిషన్ పరీక్ష రాసి, 1966లో నరసరావుపేటలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో చిన్నగుమస్తా అయ్యాను. అనేక ప్రాంతాలలో ఉద్యోగం చేసి, 1971 లో సరస్వతి జీవిత భాగస్వామిగా చేరేక, 1974లో పెద్ద గుమస్తాగా నాగార్జునసాగర్, హిల్ కాలనీ చేరేను.

**✦రచయితగా మీ ప్రస్థానం?**

1974లో హిల్ కాలనీ చేరేక జీవనపోరాటమే కాక ఇతర విషయాలు ఆలోచించడానికి అవకాశం దొరికింది. మా తాతగారు కాకరపర్తి వీరాచార్యులు గారు సంస్కృతమూ, వేదమూ చదివి పంచాంగాలు గుణించేవారు. 1950-55 ప్రాంతాలలో మా పెద్దక్క వి.సర్వలక్ష్మి ఆంధ్రప్రభ, పత్రిక, ప్రజామత, భారతి మొదలైన ప్రముఖ పత్రికలలో విరివిగా కథలు రాసేది. వారం వారం పత్రికలూ తేవడం నా డ్యూటీ. దాంతో నేను పెద్దగా చదువుకోకపోయినా ఏదో రాసేయాలని అనిపించేది. అంతకుముందు రాయడానికి అవకాశం ఏదీ? తెల్లవారి లేస్తే ఎలా బ్రతకాలనేదే ఆలోచన తప్పితే. బహుశా నా లోని రచనా కాంక్షకు కారణాలు ఇవే అనుకుంటుంటాను.

నాగార్జునసాగర్‌లో హైదరాబాద్ సెక్రటేరియట్ లాగా ఉదయం పదిన్నర వరకు సాయంత్రం ఐదు దాటేక వచ్చేపోయే ఉద్యోగులతో భలే సందడిగా ఉండేది. పెద్ద కాలనీ అది. ఆఫీస్‌లో సెక్షన్ వారీగా బుక్ లైబ్రరీ ఉండేది. అన్ని వార, మాస, పక్ష, పత్రికలూ వచ్చేవి, మేము నెలవారీ చందా వసూలు చేసి పత్రికలన్నీ చదివేవాళ్ళం. ఆ రోజుల్లో ప్రతీ పత్రికలోనూ 'వాణిశ్రీ' అనే పేరుతో పుంఖానుపుంఖాలుగా చిన్న కథలు, పెద్ద కథలు, నవలలు వచ్చేవి. ఈ 'వాణిశ్రీ' సినీతార గాదు... రోజూ మాతో బాటు తిరిగే మా ఆఫీసులో



**హాస్యం అంటే చాలా ఇష్టం. చిన్నతనం నుండీ విషాదాలు మింగుతూ బ్రతికిన వారికి హాస్యం అంటే ఎంతో ఇష్టం అని ఎక్కడో చదివాను. గోదావరి నీళ్లు తాగినోణ్ని కాబట్టి మొదటి నుండీ కొంచెం వెటకారం కలగలిపి మాట్లాడటం అలవాటయ్యింది. నా మొదటి హాస్య కథ ఈనాడు ఆదివారంలో 'చిత్రలోకం' తో మొదలైంది. అన్ని పత్రికలలో హాస్య కథలు రాశాను.**

గుమాస్తా అని తెలుసుకుని పరిచయం చేసుకున్నాను.

అప్పటినుండీ రహస్యంగా రచనలు చేయడం మొదలెట్టేను. 1979 లో విజయవాడ నుండి 'జనసుధ' పేరు తో వార మాస పత్రిక వచ్చేది. వారు నా మొదటి కథ 'చెంపదెబ్బ' ప్రచురించి కవర్ లో పెట్టి పంపించారు.

1979 నుండి రచయిత గా కొత్త జీవితం మొదలైంది.

**✦సాహిత్యానికి ప్రేరణ...?**

నేను లైబ్రరీలో శరత్‌బాబు సాహిత్యం, బుచ్చిబాబు సాహిత్యం ఇష్టపడి చదివేవాడిని. జీవితంతో ముడిపడిన సంఘటనలు ఎక్కువగా నన్ను ఆకర్షించేవి. వీరి ప్రభావం నా పై పడింది. ప్రఖ్యాత కథా, నవలా రచయిత వాణిశ్రీగారు నాకు ఎక్కువ స్పందన కలగ చేశారు. ఆయన రాసినంత వేగంగా ఎక్కువ సంఖ్యలో రచనలు చేయాలనిపించేది.

**✦ మీ రచనలలో ఎక్కువగా ఏ అంశాన్ని తీసుకుంటారు?**

తల్లితండ్రులను చిన్నతనంలోనే కోల్పోవడంతో అమ్మా నాన్న, కుటుంబం, అనుబంధాలు, అనురాగాలు, అమ్మప్రేమ, అంశాల పై ఎక్కువగా కథలు రాశాను. మానవ సంబంధాలు పెంపొందించడానికి, సంసారంలో, గృహిణి పాత్ర వృద్ధాప్యంలో తల్లి తండ్రులను యువత ఆదరించాలని, సామాజిక స్పృహతో రచనలు చేశాను. అనుబంధాలను ఎక్కువగా ప్రేమిస్తాను. నాతో ఎవరైనా ప్రేమతో అనురాగంతో పలకరిస్తే వారికి దాసుణ్ణయి పోతాను.

శుభకార్యాలలో విందులలో ఆహార పదార్థాలు వృధా చెయ్యవద్దని ఆ వృధాగా పారేసే వాటిని సేకరించి పేద సాదలకు అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు పంచిపెట్టే కార్యక్రమం చేసి ఒక సంస్థ అంశంతో ఈనాడు ఆదివారం సంచికలో డిసెంబర్ 2010 నాడు 'మానవత్వం పరిమళించిన వేళ' అనే కథ రాశాను. ఆ కథకు అపూర్వ ఆదరణ వచ్చింది. అనేక భాషలలోకి అనువాదం అయింది. ఆ కథ ఇచ్చిన ప్రేరణతో చాలా మంది ఇలాంటి సంస్థలు స్థాపించి సామాజిక సేవ చేస్తున్నారు.

ప్రతి రచనలోను ఒక సందేశం ఉండాలి అని నేను నమ్ముతాను.

**✦ మీరు ఒక కథ అనుకోగానే హోం వర్క్ ఏం చేస్తారు?**

ముందుగా చెప్పబోయే కథలో అంశం నాలుగు వాక్యాల్లో రాయడం, సన్నివేశాల చిత్రీకరణ, కథలో క్లిష్ట పరిస్థితుల్లో రచయిత ప్రవేశించి వాఖ్యానం చేయడం, పాత్రల వర్ణన, పాత్రల మనస్తత్వ చిత్రీకరణ, అవసరమైన చోట ప్రకృతి వర్ణన, కథ చదివే పాఠకునికి ఊహించని మెరుపులాంటి ముగింపుతో మెరిపించడం నాకు ఇష్టం. ముఖ్యంగా మినీ కథలలో, ఎక్కువగా మెరుపు మెరిపించాను.

కథలలో1983లో ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది సంచికలో వచ్చిన కథ 'మరణం ధృవం' నాకు ఎంతో నచ్చిన కథ. అయితే కథలు రాయడంలో గాని, కథనంలో గాని నాకు ఎవరు గురువులు లేరు, ఎవరినీ అనుకరించ లేదు. నాకు నేనే గురువుని. కానీ కథ రాసేక చాలా సార్లు చదువుతాను. కథ రాయడానికి కూర్చుంటే అయిపోవాలి... లేకపోతే ఆ కథ అలా ఉండిపోతుంది. మినీ కథ, కార్డు కథ అయితే రెండు మూడు రాస్తాను. ముఖ్యంగా హాస్య కథ రాసేటప్పుడు కనీసం నాకు నవ్వు వస్తేగాని పత్రికలకు పంపించను. నాకు మూడ్ రావడం లేదా ఎవరన్నా అడ్డుపడటం కానీ ఉండదు. నా గోల నాదే !

**✦హాస్య రచయిత ఎలా అయ్యారు?**

హాస్యం అంటే చాలా ఇష్టం.

చిన్నతనం నుండీ విషాదాలు మింగుతూ బ్రతికిన వారికి హాస్యం అంటే ఎంతో ఇష్టం అని ఎక్కడో చదివాను.

గోదావరి నీళ్లు తాగినోణ్ని కాబట్టి మొదటి నుండీ కొంచెం వెటకారం కలగలిపి మాట్లాడటం అలవాటయ్యింది.

నా మొదటి హాస్య కథ ఈనాడు ఆదివారం లో 'చిత్రలోకం' తో మొదలైంది. అన్ని పత్రికలలో హాస్య కథలు రాశాను. హాస్యానందం, స్మైల్‌ప్లీజ్, హాస్యరమణి పత్రికలు నన్ను బాగా ప్రోత్సహించాయి. నేను ప్రచురించిన 13 పుస్తకాలలో 'చిత్రలోకం' మరియు 'రివర్స్‌గేర్'



రెండు హాస్య కథల పుస్తకాలు కావడం ఇందుకు ఉదాహరణ. ముఖ్యంగా మినీకథలలోను, కార్డు కథలలోను హాస్యం పాలు ఎక్కువగా ఉంటుంది. ఆంధ్రభూమి వారపత్రిక ఉగాది కథల పోటీల్లో హాస్యకథల విభాగంలో డాన్స్ డాన్స్ కథకు బహుమతి వచ్చింది.

**✦మీ ఈ వ్యాసాంగంలో చెప్పుకోదగిన విశేషాలు చెప్పండి?**

1979 లోనే రచన వ్యాసంగంలో ప్రవేశించిన ఆ రోజుల్లో ప్రముఖ మాస పత్రిక 'యువ' చక్రపాణి అవార్డు కథల పోటీలో ఎన్నికై జనవరి 1983 సంచికలో ప్రచురించబడం. అలాగే ఆంధ్రసచిత్ర వారపత్రిక

రుధిరోద్గారి ఉగాది సంచిక 1983 లో ఒకే ఒక కథ గా 'మరణం ధృవం' కథ వెలువడటం, 1997 లో ఆస్ట్రేలియాలోని సిడ్నీ లోని తెలుగు వారు నిర్వహించిన అంతర్జాతీయ కథల పోటీలో 'ఈ కొట్టుకు శెలవు లేదు' కథకు పెద్ద కథల విభాగంలో మొదటి బహుమతి గెలుచుకోవడం.

కాకినాడలో డాక్టర్ అద్దేపల్లి గారి ఆధ్వర్యం లో కథలకు వెన్నెల రేడు కాళీపట్నం రామారావు గారి చేతుల మీదుగా సత్కారం.

స్వాతిలో అనిల్ అవార్డు నవల పోటీలో మాసపత్రికలో జీవనస్రవంతి నవల వెలువడింది.


1979 నాటి జనసుధ, జయశ్రీ, ఆంధ్రప్రభ, ఆంధ్రసచిత్రవారపత్రిక నుండి నేటి స్వాతి, హాస్యానందం వరకూ సుమారు 75 పత్రికలలో నేను రచనలు చేశాను.

అయితే ఆంధ్రభూమి దిన వార మాస పత్రికలు మాత్రం నా రచనలూ ఒక నవలిక ప్రచురించి నా రచనా జీవితంలో రికార్డు సృష్టించాయి. ఇంతవరకు 850 పైగా కథలూ 16 నవలలు మినీకవితలు, అనేకఅంశాలపై వ్యాసాలూ రచించాను. 1000 కథలుపూర్తి చేయాలనీ ఆశగా ఉంది. ఆపైన మా అమ్మ వేదమాత గాయత్రి దేవి కటాక్షం ఉండాలి

**✦ఇతర భాషలలోని మీ కథలు అనువాదాలయ్యాయి కదా? వాటి గురించి చెప్పండి!**

నాకు బెంగుళూరుకి చెందిన రిటైర్డ్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ కె.ఎల్.రంగనాథరావుగారు 1995 నుండి చిరకాల మిత్రులు. అప్పటి నుండీ మినీకథలు, కథలు అప్పుడప్పుడు అనువాదం చేసి కన్నడ పత్రికలలో ప్రచురిస్తున్నారు. 2012 లో 'ఆమె నవ్వింది' పుస్తకం 'ఆవళు నక్కళు' అనే పేరుతోను, 2016లో 'చిత్రలోకం' పుస్తకాన్ని 'నాగు ఎమ్బా టానిక్కో' పేరు తోను అనువదించి అక్కడే ఆవిష్కరణ చేశారు.

బెంగుళూరుకి చెందిన శ్రీఎం.ఆర్. నాగరాజారావు గారు 'మమతల పందిరి' మరియు 'సంస్కారం' పుస్తకాలను అనువాదం చేశారు. అవి రెండు ప్రస్తుతం ప్రెస్‌లో ఉన్నాయి. వచ్చే నెల విడుదల అవుతాయి. శ్రీ రంగనాథ రావు గారు 'అ అంటే మమ్మీ' 54 కార్డు కథల పుస్తకాన్ని అనువాదం చేశారు. అదీ ప్రింటింగ్ లో ఉంది. ఇదే కాకుండా వీరిద్దరూ నా కథలు కన్నడంలో కి అనువదిస్తూ కన్నడ దేశంలో పత్రికలలో ప్రచురిస్తున్నారు. వారికి నేను ఎంతో రుణపడిఉన్నాను.





ఇది ఇలా ఉండగా విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ హిందీ లెక్చరర్ శ్రీమతి పార్నంది నిర్మల గారు నా 'సంస్కారం' పుస్తకం హిందీలోకి అనువాదం చేశారు. జూన్ 2020 లో 'గీతా పుస్తక కేంద్రం' నుండి విడుదల అయింది. ఆవిష్కరణ జరగాల్సి ఉంది. ఈ పుస్తకానికి సంస్కారం కాకుండా పుస్తకంలో మరో కథ పేరు 'ఉచిత సలహాల బామ్మగారు' అని పేరు పెట్టారు గీత ప్రకాశన వారు.

**✦మీ రచనలపై పరిశోధనల గురించి చెప్పండి?**

2000 సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బొమ్మూరు నందు శ్రీమతి పి. లీలావతి గారి పర్యవేక్షణలో 'కె.బి. కృష్ణ మినీకథల సంపుటికి ఆమె నవ్వింది – ఒక పరిశీలన' అనే అంశం పై పరిశోధన చేసి గుంటూరుకి చెందిన గంజి శ్రీనివాసరావు ఎం.ఫీల్ పట్టా పొందారు.

2008లో మధురై కామరాజ్ నాడార్ యూనివర్సిటీ, మధురై నుండి శ్రీ ఆర్. రామమోహనరావు తెలుగు రీడర్ గారి పర్యవేక్షణలో ' కె.బి.కృష్ణ కథలు – ఒక పరిశీలన' అనే అంశం పై కాకినాడకు చెందిన శ్రీ కె.దుర్గాప్రసాద్, తెలుగు పండిట్ గ్రేడ్–1, పరిశోధన చేసి ఎమ్. ఫిల్ పట్టా పొంది, ఈ పరిశోధనను పుస్తక రూపంలో తీసుకువచ్చారు.

ప్రస్తుతం కే.బి.కృష్ణ సాహిత్యం – ఒక పరిశీలన అనే అంశం పై శ్రీ కె. దుర్గాప్రసాద్ గారే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి. కొరకు పరిశోధన చేస్తున్నారు, పరిశోధన చివరి దశలో ఉంది.

**✦పురస్కారాలు మరియు సత్కారాల గురించి...**

1997, సామర్లకోట అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక వారిచే 'బంధం' కథకు తిలక్ స్మారక అవార్డు.

2003, అంజలి పత్రిక విజయవాడ వారిచే జిల్లాలోని 30 మంది ప్రముఖులతో పాటు ' గోదావరి పుష్కర ప్రతిభా పురస్కారం'.

2009లో జయంతి పబ్లికేషన్స్ హైదరాబాద్ వారిచే గుంటూరులో 'డాక్టర్ కే.ఆర్.కె మోహన్ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం'

2009, వేదగిరి కమ్యూనికేషన్స్ వారు తెలుగు కథానికా శత జయంతి వేడుకల్లో నూరు మంది సీనియర్ కథా రచయితలలో

ఒకరుగా రజత పతాక బహుకరణ.

2010, కాకినాడలోని అభ్యుదయ ఫౌండేషన్ వారిచే 'అంతర్ముఖం' పెద్ద కథకు ఉత్తమ కథా పురస్కారం.

2012, నోముల సాహితీ సమితి నల్గొండ వారిచే 'వెలుగు వచ్చింది నాన్నగారు' కథ డాక్టర్ నోముల సత్యనారాయణ ఉత్తమ కథా పురస్కారం.

2013, మచిలిపట్నం ఆంధ్రసారస్వతసమితివారు సాహిత్య ప్రతిభా పురస్కారం.

2015న భువన్ కల్చరల్ అసోసియేషన్, అనకాపల్లి వారిచే 'దేవుడు చేసిన బొమ్మ' కథకు ఉత్తమోత్తమ కథా రచయిత పురస్కారం.

**ఇంతవరకు ప్రచురించ బడిన పుస్తకాలు**

| | | |
|---|---|---|
| 1984 | **గాయత్రి** | 7 కథలు |
| 1995 | **ఆమెనవ్వింది** | 51 మినీకథలు |
| 2002 | **అనుబంధాలు** | 12 కథలు |
| 2006 | **జంతర్ మంతర్** | నవల |
| 2009 | **చిత్రలోకం** | 16 హాస్యకథలు |
| 2009 | **మోహనరాగం** | నవల (స్వాతిపత్రికలో బహుమతి పొందినది. |
| 2011 | **అభిషేకం** | 101 మినీ కథలు |
| 2013 | **రివర్స్ గేర్** | 12 హాస్య కథలు |
| 2013 | **100 జోక్స్** | అర నిముషం కథలు-6 |
| 2015 | **సంస్కారం** | 36 మినీ కథలు |
| 2017 | **అ అంటే మమ్మీ** | 54 కార్డు కథలు |
| 2017 | **మమతల పందిరి** | 18 కథలు |
| 2019 | **నవరత్నాలు** | 9 కథలు నావి, 9 కథలు సమీక్షకులవి. |


**ఉత్తమోత్తమ కథా రచయిత పురస్కారం.**




2016, పింగళసూరన్న తెలుగుతోట, కర్నూలు యందు తెలుగు హాస్య కళా సమితి, రేడియన్ సాహితీ సంస్కృత సమాఖ్య సంయుక్తంగా 'మినీ కథాచక్రవర్తి' బిరుదుతో సత్కారం.

2016, మచిలీపట్టణం ఆంధ్ర సారస్వత సమితి స్వర్ణోత్సవాలలో భాగంగా 'సాహిత్య జీవన సాఫల్య ప్రతిభా పురస్కారం.

2015, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక సమితి నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం లో రక్షణ మంత్రి తోట నరసింహం గారిచే తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న సేవకు సత్కారం.

2016, రామచంద్రపురం వి.ఎస్.ఎం లక్ష్మి కళాశాలవారిచే డాక్టర్ ర్యాలీ శ్రీనివాస్ పి.హెచ్.డి వచ్చిన సందర్భంగా సత్కారం.

2017న మచిలీపట్టణం భావతరంగిణి మాసపత్రిక 19వ వార్షికోత్సవాలలో 'కథా నిధి' బిరుదుతో సత్కారం.

2019 లో తెనాలి ఎస్.వి.బి ట్రస్ట్ 5 వ వార్షికోత్సవాలలో 'కథాబ్రహ్మ' బిరుదుతో సత్కారం.

2019లో అనంతపురంలో తెలుగు ప్రతిలిపి డాట్ కామ్ పత్రికలో 2018లో అత్యధిక రచనలు చేసినందుకు గాను 'కథా విశారద' బిరుదుతో సత్కారం.

2020లో పుప్పాల ఫౌండేషన్, కాకినాడ వారిచే 'మమతల పందిరి' కథల సంపుటికి ఉత్తమ కథా పురస్కారం స్థానిక ఏం.ఎల్.ఏ చంద్రశేఖర రెడ్డి గారిచే.

**✦మీ కుటుంబం వివరాలు చెప్పండి.**

మా అమ్మాయి భార్గవి సాయి కుమారి ఎమ్.ఎస్.సి., బి.ఎడ్. చదివింది. మా అల్లుడు వి.రవికుమార్ ఏం.ఎస్సీ (టెక్) విజయవాడ లో జాయింట్ ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ స్టాంప్స్ అండ్ రెజిస్ట్రేషన్స్‌గా పని చేస్తున్నారు. పెద్ద మనవరాలు శ్రీజ ఇంగ్లాడ్‌లో ఇంగ్లీష్ గ్రాడ్యుయేషన్ చేస్తోంది. ఈమె ఇంగ్లీష్‌లో ఒక నవల 'ది డే ఐ స్టార్టెడ్ టు థింక్' అనే పేరుతో రాసింది. రెండవ మనవరాలు శ్రీనిజ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతోంది. ఈమెకు చిత్ర లేఖనం హాబీ.

మా అబ్బాయి చెన్నకేశవ నరసింహ శ్రీనివాస్ నోయిడా లో మెస్సర్స్ శ్యాంసంగ్ హెవీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో లీడ్ డిప్యూటీ మేనేజర్‌గాను, కోడలు శేషరత్న మాధురి ఎల్. అండ్ టి కంపెనీ, ఫరీదాబాద్‌లో డిజైన్ ఇంజనీర్‌గాను పని చేస్తున్నారు. మనవరాలు రేవతి, ఫోర్త్ స్టాండర్డ్ చదువుతోంది.

2020 ఆగష్టు నెలలో చిరంజీవి కాకరపర్తి శివరాం జన్మించాడు.

**✦హాస్యానందం పై మీ అభిప్రాయం?**

కార్టూనిస్టులకు కల్పవృక్షం హాస్యానందం అని నా భావన. కరోనా కష్ట కాలంలో కూడా పత్రిక విడుదల చేసిన హాస్యానందం రాము గారికి ప్రత్యేక అభినందనలు.

**✦వర్ధమాన రచయితలకు మీరిచ్చే సందేశం...**

మన నిత్య జీవితంలోను, సమాజంలోను చాలా కథా వస్తువులు ఉన్నాయి. అంశాలు ఏమున్నాయి కథలు రాయడానికి అనుకోవద్దు. ప్రతీ రచయిత రోజూ ఏదో ఒకటి రాయాలి... వారి కలానికి విశ్రాంతి ఇవ్వొద్దు అని నా మనవి.

-ఇంటర్వ్యూ

**కె.వి.వి.సత్యం, కాకినాడ**



# పాపం...పాపారావ్!

అడ్డాల శ్రీనివాసరావు-9885466883

**"నాన్నా....పాపి.... నాన్నా పాపి!"**

**"అబ్బా! ఏమిటమ్మా! పాపి, మహాపాపి అని పిలూ..." అక్కసుగా అన్నాడు పాపి... సారీ పాపారావు.**

**"అదేంట్రా నాయనా!" ఆశ్చర్యంగా నోరు తెరిచి అడిగింది తల్లి కాంతమ్మ.**

**"కాకపోతే, నలభై ఏళ్ళు నిండినా పెళ్ళి కాకుండా ఇలా చచ్చాను. మొన్న నా ఫ్రెండ్ కూతురు పెద్ద మనిషైంది. నాకు మాత్రం పెళ్లి కావడం లేదు."**

"ఆ పిల్ల ఎక్కడో తపస్సు చేస్తోందిరా."


"ఎందుకు... నా చావుకా?" మూలిగాడు పాపారావ్.

"అవేం మాటలురా!... కంగారుపడకు. శాంతం, సహనం ముఖ్యం నాయనా!"

"సరే, నెత్తిన రంగేసుకున్నాక, నెత్తిన రంగేసుకున్న పిల్ల దొరుకుతుంది. అప్పుడు పిల్లలు పుడితే 'మనవళ్ళా' అని అడుగుతారు. మొదటి రెండు సంబంధాలు నువ్వు చెడగొట్టావూ, మరో రెండు నాన్నగారు. ఒకటి నాకు నచ్చి చావలేదు. ఇంక ఎంత మొత్తుకున్నా ఆడపిల్లలు రావటంలేదు... మనల్ని చూసి హడలి ఛస్తున్నారు."

"వస్తారు బాబు!... బంగారంలాంటి పిల్ల, వజ్రాల కిరీటంతో మహాలక్ష్మిలా వస్తుంది." అన్నాడు తండ్రి తాతారావు కృతనిశ్చయంగా.

"అలాగే కమ్మని కలలు కనండే... అంతే కాదు... మనవళ్ళు ఎలా ఉంటారో కూడా ఊహించండి-వాళ్ళ పేర్లు కూడా పెట్టేసుకోండి. ఆశ్చర్యం కాకపోతే - ఎదురింట్లో ఆ సుబ్బారావుకి పెళ్లాం పోయిన యేడాది తిరగకుండానే రంభలాంటి పిల్ల వచ్చింది."




"అబ్బా! ఆ పిల్ల విడోరా."

"అయితే ఏం?!... వచ్చిందిగా! మనకి చివరకి వాళ్లు కూడా దొరకట్లేదు." అన్నాడు కసిగా.

"ఛ!...ఛ!!...అవేం మాటలురా?"

"కాకపోతే... పదహారేళ్ళ అందాలరాశి వస్తుందా? ఆ వచ్చేది మహాముదురు... దేశ ముదురే వస్తుంది."

"రారు!... నీ పెళ్లి కోసం నేను తిరుపతి - భద్రాచలం-శ్రీశైలంలో కళ్యాణాలు చేయిస్తానని మొక్కుకున్నాను." అన్నాడు తాతారావు.

"ఏం ఒక్క దేవుడు, నా పెళ్లి చేయించలేదనా!?"

"నా ఆనందం నాది."

"నా ఖర్మ నాది! కాకపోతే ఏమిటి మన పక్కింటి ఆ చలపతి పక్కా తాగుబోతు... తిరుగుబోతు... నా కన్నా తక్కువ జీతం... ఆస్తి లేదు... వాడికి పెళ్లి కుదిరింది. ఏం పాపమో మనం ఒక్క దశాబ్దం నించీ గింజుకున్నా....." నోట మాట రాలేదు దుఃఖంతో.

"ఆ ఘడియ వస్తోంది. పెద్దమ్మ కొడుకు చంద్రం వస్తున్నాడు. వాడికి ఈ ప్రక్క సందులో ఎవరో పిల్ల తెలుసుట. ఆ పిల్ల మనవాడ్ని మంచి పెళ్లి కొడుకు వుంటే చెప్పమంటే నీ పేరే చెప్పాడుట. వాడు రేపు ఉదయం ఈ పని మీదే వస్తున్నాడు. ఈ నెలలో మాటలు - ఇది ఖాయం." అంది తల్లి ఆశగా.

"ఆc! చంద్రం నాకు ఫోన్ చేసాడుగా. సరే, రానీ..." అన్నాడు పాపారావ్ నిర్లిప్తంగా.

"రేయ్! - ఎలా జరగాలో అలాగే జరగనీ. నీకు మంచి పిల్ల వస్తుంది. అందుకు కావలిస్తే మహాయాగం చేస్తాను..." అన్నాడు తండ్రి చేతులు పైకి ఎత్తి.

✦✦✦

మర్నాడు చంద్రం లగేజితో ప్రత్యక్షమై-

"అన్నా! పాపారాయా, నీ సోదరుడి శక్తి శంకించక... నీ పెళ్లి శుభఘడియలు ముంచుకు ముందుకి వచ్చాయి. లేకపోతే నా ఫ్రెండ్ కరుణ ఇలా కబురు పంపదు. నీ కనీస కోర్కెలు కక్కు! ఆ పిల్లకి విన్నవించుకొంటాను." అన్నాడు ఎంతో వినయం, ఉత్సాహంతో.

"రేయ్!... నాకు కోరికలేమిటి? నా బొంద!

నీకు మా స్థితిగతులు తెలుసుకదా! నీకు చెప్పడం దేనికి? ఆ పిల్ల ఏం కోరినా నే సిద్ధం! అదే మా అభిమతం... పిల్ల నచ్చితే నాకేం అక్కరలేదు." అన్నాడు గంభీరంగా.

"సరే! నే స్నానం, పానం క్లుప్తంగా చేసి ఆ శుభవార్తతో వస్తాను! ఇదిగో ఆ పిల్ల ముఖ చిత్రం, ఈ లోపల ఈ పిల్లతో ఒక కల గని సాంగ్ వేసుకో!" అని బయటికి ఉరికాడు.

పాపారావ్ ఆ పిల్ల ఫోటో చూసి– నోరు తెరిచి 'పిల్ల కనుముక్కు తీరు ఎంత స్పష్టంగా, అందంగా ఆకర్షవంతంగా వెలిగిపోతోంది. ఇటువంటి పిల్లని ఎదురుకట్నం ఇచ్చి చేసుకున్నా తప్పులేదు. ప్రక్క సందులో ఉన్న ఈ సుందరిని ఎందుకు తను చూడలేదు. అంతా మాయ... ఏమో ఈ పిల్లని ఎక్కడో చూసాడు. ఎక్కడా?... గత జన్మలో బంధమా?... ఔను సందేహం లేదు.' అనుకుంటూ... టీ.వీలో వస్తున్న ఒక యుగళగీతంలో తమని ఊహించుకుని పొంగిపోయాడు.

✦✦✦

చంద్రం తన గర్ల్‌ఫ్రెండ్ అడ్రస్ చాలా సులభంగా తెలుసుకుని, ఇంట్లోకి వెళ్లి–

"హాయ్ కరుణ చంద్రికా! ఎలా ఉన్నావ్?" అని సంతోషంగా పలకరించాడు.

"ఆ! బ్రహ్మాండంగా వున్నాను. నా మాటకి స్పందించి వెంటనే వచ్చినందుకు ఇంకా సంతోషం." అని వేడివేడిగా కాఫీ ఇచ్చి– "ఆడ నా సందేశం తెలిసిందిగా." అంది రిలాక్స్‌గా కూర్చుని.

"ఆ తెలిసింది... అందులో పెద్ద విశేషమే ముంది. నీకు ఉత్తముడైన భర్త కావాలి... అంతేగా."



"ఆc నాన్నగారు కట్నం ఇవ్వలేరు. పెళ్ళి ఖర్చులు భర్తిస్తారు. అంతే!"

"సరే!... నా కజిన్ పాపారావ్ ఉన్నాడు. మంచి ఉద్యోగం – సొంత ఇళ్ళు రెండున్నాయి. మంచి సంప్రదాయం." అని ఫోటో వినయంగా సమర్పించాడు.

చంద్రిక ఫోటో చూసి– "ఇతనా!... చచ్చినా చేసుకోను. ఇతగాడు మా అక్కని చూసి రెండు లక్షలు కట్నం అడిగాడు. ఇస్తానన్నాక... 'నచ్చలేదు' అని చేసుకోలేదు. వీడి వెనుక రెండు భూతాలున్నాయి."

"రెండు భూతాలా?... ఎవరు?"

"ఇంకెవరు... వాళ్ళమ్మ, నాన్న! అసలు కట్నం అడిగినందుకు పోలీస్‌కేసు పెట్టి జైల్లోకి తోద్దామనుకున్నాం... కాని ఎందుకో జాలేసి వదిలేసాం. ఇప్పుడు ఈయన ఎదురు రెండు లక్షలిస్తానన్నా చేసుకోను! మావాళ్ళు చచ్చినా ఒప్పుకోరు!... ఇదేనా బాబు, నీ రాయబారం?!" అంది చంద్రిక ఆవేశంగా.




"నా మాట విను... పొరపాట్లు ఏవో జరుగుతాయి. అవి మన గ్రహచారం. అతను పూర్తిగా మారాడు. నా మాట వేదవాక్కు."




"నువ్వు నా శ్రేయోభిలాషివైతే అతని పేరు చెప్పక."

"సరే నీ ఇష్టం! నా అభిప్రాయం చెప్పాను."

"సరే!...నాకు నచ్చిన పెళ్లికొడుకు ఒకడున్నాడు. వాడ్ని ఒప్పించు." అడిగింది చంద్రిక.

"నీకు నచ్చినవాడా?... ఎక్కడున్నాడు?... నే చెప్తే వింటాడా?"

"ఉన్నాడు! ఓ మట్టిబుర్రవాడు!! ఆ గదిలోకి వెళ్ళు, ఆయన ఫోటో వుంది."

"గదిలోకి వెళ్ళాలా? నాకు ఏదో అనుమానంగా వుంది."

"భయపడకు... వెళ్లు బాబూ!"

చంద్రం నెమ్మదిగా లేచి గది తలుపు త్రోసి లోపలికి వెళ్లాడు.

లోపల ఎదురుగా డ్రస్సింగ్ టేబుల్ – నిలువుటద్దం వున్నాయి.

"ఏవిటి చంద్రికా! ఎక్కడా ఫోటో? నా ముఖం తప్ప ఏమీలేదు."

"అదే... నే చెప్పింది! నే కబురు పెట్టింది నీ కోసమే – అది ప్రక్కన పెట్టి నా పెళ్లి కోసం ఆ పాపారావ్ పేరు చెప్తున్నావ్."


"ఆ మాట సూటిగా చెప్పొచ్చుగా! ఈ డొంక తిరుగుడు మాటలెందుకు? ఇప్పుడు నిన్ను చేసుకుంటే పాపం...పాపారావ్ గతి ఏమిటి?"

"అది నాకనవసరం – వాళ్ళు రెండు లక్షలు అడిగినప్పుడు మా స్థితి గతి వాళ్ళు ఆలోచించారా? ఇప్పుడు నువ్వు నన్ను కాదంటే, నీకు ఆ పాపారావ్ గతే పడుతుంది. ఈ జన్మకి నీకు పెళ్ళి కాదు."

"అమ్మో! అలా శాపాలు పెట్టక! ఏ జన్మలో ఏ పాపం చేసాడో మా పాపారావ్...వాడి పెళ్లి ఇంత జటిలమైంది."

"ఈ జన్మలోనే. వారం రోజులలో నీవాళ్ళని తీసుకురావాలి."

"సరే!... పాపం!పాపారావ్ – అసలు వాడు ఇంకా వంద సంవత్సరాల క్రితం మగవాడిలా ఆలోచిస్తున్నాడు. ఇప్పటికైనా ప్రస్తుతస్థితికి వాడి మానసిక స్థితి రావాలి. రాకపోతే వాడికి బ్రహ్మచర్యమే గతి." అన్నాడు చంద్రం...చిలిపిగా చంద్రికని దగ్గరకు తీసుకుంటూ.






**మా** శ్రీలక్ష్మి అంటే తెలివి తేటలకు... సమయస్ఫూర్తికి మారుపేరని నా నమ్మకం. నాదే కాదండోయ్... ఆమెతో పరిచయమున్న అందరి నమ్మకం అది. మా అభిప్రాయలు తలకిందులయ్యే ఒక సంఘటన ఈ మధ్య జరిగింది. గతవారం ఆవిడ అక్కయ్యగారు కాలం చేసారు. అప్లై చేసిన వారం తరువాత డెత్ సర్టిఫికేట్ తీసుకురావడానికి వెళ్ళిందామె. ప్యూన్‌కి చెప్పి, పక్కనే...అంటే సామాజిక దూరం పాటిస్తూ కాస్త దూరంగానే కూర్చున్నది. కొంత సమయం తరువాత ప్యూన్ బిగ్గరగా–

"ఈ డెత్ సర్టిఫికేట్ ఎవరిదీ?" అని అరిచాడు.

మా శ్రీలక్ష్మి అంతే బిగ్గరగా **"నాది!"** అని అరిచింది.

అంతే! చుట్టు పక్కల వాళ్ళంతా వింతగా ఈమె వైపు చూసి–భయం భయంగా నవ్వుకోవడం చూసి– ఏం జరిగిందబ్బా...అని ఆలోచించి, అర్ధమయ్యి ఈమే కూడా బిగ్గరగా నవ్వేసింది.

కొసమెరుపేమిటంటే... ఈ సంగతి ఆమే నాతో చెప్పడం! **–కె.వి.వి.**






# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## అసలోడికి ఎసరు


**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

ఒక గ్రామానికి వరద వచ్చింది. దాంతో చూడ్డానికి ఆ గ్రామం... వరదనీటిలో ఈత కొడుతున్నట్టనిపిస్తోంది... ఆ గ్రామంలోని ప్రజలకు సహాయ పడటానికీ, వారిని సురక్షిత ప్రాంతానికి తరలించడానికీ గాను, రెస్క్యూ టీంని రంగంలోకి దించింది ప్రభుత్వం.

వారు సహాయం కోసం ఎదురు చూసే వారందరినీ తక్షణమే రక్షించారు.

వరద నీరు గ్రామంలో గంట, గంటకీ పెరుగుతుండడంతో, వాళ్ళకి అవసరమయ్యే కొన్ని సరుకుల ప్యాకెట్లు, సరిపడ ఆహార పొట్లాలూ ఇచ్చి... అట్నుండి అటే సురక్షిత ప్రాంతానికి మోటర్ పడవల్లో తరలించారు. మరి కొందరు, ఆహారం, సరుకులూ తీసుకుని స్వచ్ఛందంగా సమకూర్చుకున్న పడవలలో పక్క ఊరికి తరలి వెళ్ళిపోతున్నారు.

అయితే ఇంతలో హఠాత్తుగా రెస్క్యూ టీం వారు లెక్క కట్టి మరీ తెచ్చిన ఆహార పొట్లాలూ, సరుకుల ప్యాకెట్లూ అన్నీ అయిపోయాయి. కానీ ఆ గ్రామంలో ఇంకా సరుకులు ఇచ్చి సురక్షితంగా పక్కూరు చేర్చాల్సిన జనం మాత్రం చాలా మందే మిగిలిపోయారు... దాంతో, అప్పటి వరకూ ఆహార పొట్లంతో పడవెక్కుదాం అని ఆశగా చూసిన వారంతా ఒక్కసారే ఆవేశంగా చూడటం మొదలెట్టారు. ఇలా జరగడానికి గల కారణమేంటో రెస్క్యూ టీంకి అరశాతం కూడా అంతుపట్టలేదు.



ఆ గ్రామంలో ఎందరున్నారో ఆ ముందు రోజే పక్కాగా లెక్క తెలుసుకుని, దానికంటే కొద్ది రెట్లు ఎక్కువ సరుకులూ... ఆహార పొట్లాలూ తేవడం జరిగింది. కానీ ఇలా ఇంత మంది మిగిలి ఉండగానే ఎలా అయిపోయాయో వారికి అర్థం కాక తలలు బాదుకున్నారు. దాంతో రెస్క్యూ టీం మెంబర్స్‌లో ఒకతను అక్కడున్న గ్రామస్తుడ్ని పిలిచి-

"ఏంటయ్యా ఇది! మీ గ్రామం జనాభా మా లెక్కకు చాలా రెట్లు మించి ఉంది. హఠాత్తుగా మీ ఊరికి నిన్న రాత్రి కానీ, ఈరోజు పొద్దున్న కానీ ఒక్కసారే వందల్లో ఎవరైనా వలస కూలీలు దిగబడ్డారా?" అడిగాడతను.

"అబ్బే! అలా జరిగే అవకాశం లేదండీ" పళ్ళన్నీ బయటపెట్టి మరీ నవ్వేసాడా వ్యక్తి.

"పోనీ హఠాత్తుగా ఈ వరదల్లో మీ ఊరికి ఏవైనా జనాలతో ఉన్న బస్సులు కొట్టుకుని వచ్చాయా?" అడిగాడా రెస్క్యూ టీం మెంబర్.

"అబ్బే అదీ కాదండీ!!" అంటూ... మళ్ళీ పళ్ళన్నీ బయటపెట్టి ఇంకా గట్టిగా నవ్వేసిన తరువాత, ఆ వ్యక్తి చెప్పిన సమాధానం విన్న ఆ రెస్క్యూ టీం మెంబరు కళ్ళు బైర్లు కమ్మాయి.


ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! అంత పక్కాగా ఆ గ్రామానికి సరిపడ ఆహార పొట్లాలు తెచ్చినా... అవి ఎందుకు చాలలేదు?... ఆ గ్రామంలో ఇంకా అంతమంది ఎందుకు మిగిలారు? ఆ గ్రామస్తుడు చెప్పిన సమాధానం ఏమై ఉంటుంది?"

"ఏవుంది సార్! ఇంట్లో దాచేసి వచ్చి మళ్ళీ తీసుకునుంటారు సార్! దాంతో పక్కాగా లెక్కెట్టి తెచ్చినా, చివరికి చాలా మంది మిగిలిపోవాల్సి వచ్చింది మరి. జవాబు సరిపోయిందా సార్!" అడిగాడు ఆతృతగా.

"సరుకులు,ఆహార పొట్లాలూ తీసుకున్న వారిని అట్నుండి అటే సురక్షితంగా పక్కూరుకి పంపిస్తున్నారని చెప్పాను కదా!... మళ్ళీ ఇదెలా సాధ్యమౌతుంది నీ బొంద! కనుక నీ సమాధానం తప్పులో కాలేసింది. అతను చెప్పిందేవిటంటే, వారిచ్చే సరుకులూ, ఆహార పొట్లాల కోసం పక్కూరు గ్రామస్తులు పడవల మీద వస్తున్నారనీ, వాళ్ళకి రెస్క్యూటీం వారు సరుకులూ, ఆహార పొట్లాలూ ఇచ్చి, మళ్ళీ వాళ్ళని వాళ్ళ పడవల్లోనే వాళ్ళ ఊరు పంపించేయడం జరుగుతోందనీ చెప్పాడు... అయితే ఈ విషయం అతనికి ఎలా తెలుసని నిలదీసాడా రెస్క్యూ టీం అతను.

ఆ మాటలకి ఆ గ్రామస్తుడు, "నేనూ ఆ ఊరి వాడినేనండీ. మేవందరం మా ఊరి నదిలో పడవలు తిప్పుతాం... సరిగ్గా నా దగ్గరకి వచ్చేసరికే ఆహార పొట్లాలు అయిపోయాయి! ఖర్మ. ఇప్పుడు మా ఆవిడ ఏవంటుందో ఏంటో" అంటూ తన పడవెక్కి వెనుదిరిగాడతను...ఇదీ అసలు సంగతి. నువ్వు చెప్పలేక పోయావు. కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే-

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.


చిత్రహాసం
మీరు తీసిన సినిమాను ప్రేక్షకులు
రెండుమూడు సార్లు చూస్తేగాని
అర్థం కానట్లు భలే తీశారు డైరెక్టర్ గారు!
థ్రిల్లర్ సినిమాలు
గాంధీ
మీ సినిమా ప్రొడ్యూసర్ అమాయకుడనీ-
ఈ ఫీల్డ్‌కు కొత్త అని తెలిసింది.. మరి
ఎన్ని లక్షలు వెనకేశావేంటి?
ఫిల్మ్ నగర్
కృష్ణా నగర్
గాంధీ
నా పరువు తీయాలని కాకపోతే నేను
మీతో సినిమా చేస్తున్నట్టు - ఆ పత్రిక వాళ్ళు
ఎందుకు రాస్తారు చెప్పండి?
సినిమా హీరో
గాంధీ
నిన్న మీ సినిమా
హౌస్‌ఫుల్ ఐతే ఏమో అనుకున్నా-
తర్వాత తెలిసింది.. వచ్చిన ఆ వెధవలందరూ
వర్షం పడుతుంటే తడవకుండా థియేటర్లోకి
వచ్చి కూర్చున్నారని!
ఎడతెరిపి లేకుండా వర్షాలు!
గాంధీ




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డ బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక కారు దగ్గరకు వెళ్ళిన సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!....

ప్రస్తుతం...

**"పులిహోరలో ఆవాల ఘాటు తట్టుకోలేక... కళ్లలో నీళ్ళొచ్చాయి నీకు. నీకెవరు భయపడతారు? మా ఊళ్ళో చిన్న పిలల్లు తింటారు ఆ పులిహోర." అంది.**

**"ఓహో! అది కూడా చూసావా? మరి, కారు ఎక్కమని తుపాకీ పెట్టినప్పుడు ఎందుకు ధైర్యంగా పారిపోలేదు?" అన్నాడు.**

**"అప్పుడు ఆ చీకట్లో నీ మొహం చూడలేదు. నువ్వని తెలిస్తే, పారిపోయేందుకు ట్రై చేసేదాన్ని!" అంది.**

**"అంటే... ఇప్పుడు పారిపోతావా?"**

**"అస్సలు పారిపోను! నన్ను డిస్టర్బ్ చెయ్యకు. మ్యాచ్ చూడాలి!" అంది.**

"అసలు నేనెవరో... నిన్ను ఎందుకిక్కడికి తెచ్చానో తెలుసుకోవాలని లేదా?" అన్నాడు.

"లేదు. చెప్పాలన్న ఉబలాటం నీకు ఉన్నట్లుందే..." అంది నవ్వుతూ.

"అస్సలు లేదు..." అన్నాడు తడుముకుంటూ.

"నా కట్లు విప్పు! కాస్త రిలాక్స్ అయ్యి... పడుకొని చూస్తాను. అసలే డాన్స్ చేసి అలసి పోయాను." అంది.

"అమ్మో!... కట్లు విప్పితే పారిపోతావ్!" అన్నాడు.

"అస్సలు పారిపోను ఓలే! రోజూ నీతో గొడవలు పడుతున్న నీ భార్య ఎడినా పాత స్నేహితుడు ఆంటోనియో మీదొట్టు."అంది సౌమ్య.

ఓలే గజగజ వణికిపోతూ, నోరు తెరిచాడు.

కలలో నడుస్తున్నట్లు నడుచుకుంటూ వెళ్ళి, ఆమె కట్లు విప్పాడు.

ఆమె బెడ్ మీద రిలాక్స్‌డ్‌గా పడుకొని... మ్యాచ్ చూస్తూ, అంది– "అన్నట్టు ఈ షెడ్ శాన్‌ఆంటోనియోకు వెళ్ళే దారిలో ఎగ్జిట్ నంబర్ 22 దగ్గరుంది కదూ!... ఇక్కడికి కిలో మీటర్ దూరంలో స్టార్‌బక్స్ షాప్ ఉంది. ఉదయమే నాకొక కాఫీ తెచ్చి పెట్టు!"

ఓలే జుట్టు పీక్కొని– 'ఒరేయ్! ఓసేగా!!! ఇది, నా పెళ్ళాం కన్నా డేంజర్ దానిలా ఉంది. ఈ ఇండియాన్ అమ్మాయిలున్నారే, బాబోయ్! డేంజర్!' అని మనసులో అనుకున్నాడు.

✦✦✦

చందు,రామం, రచన ముగ్గురు ఏం చేయాలో పాలుపోక ఈవెంట్ ఆర్గనైజర్స్ దగ్గరికి వెళ్ళి విషయం చెప్పారు.

వాళ్లలో ఒకరు, ఆ విషయాన్ని అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి చెప్పారు.

వాళ్ళలో ఒకరు, సీసీటివి ఉన్న గదిలోకి వెళ్ళి... పరిశీలించారు. బయట చీకటిగా ఉండడం వల్ల ఏమీ అర్థం కాలేదు.

ఐతే, సౌమ్య బయటికి ఎప్పుడు వెళ్ళిందో... ఆ తర్వాత ఏయే కార్లు బయటికి వెళ్ళాయో పరిశీలించి...వాటి నెంబర్స్ నోట్ చేసుకుని పోలీసులకు సమాచారం అందించారు.

✦✦✦

"ఇంతకూ ఎవరు నువ్వు?" అడిగాడు ఓలే.

"నన్ను కిడ్నాప్ చేయమని చెప్పిన వాళ్ళు... నేనేవరో నీకు చెప్పలేదా?" అంది సౌమ్య.

"లేదు!"

"నన్ను కిడ్నాప్ చేయమని ఎవరు చెప్పారు?"

"చెప్పను!"

"ఓహో... వేరే వాళ్ళ అసిస్టెంట్‌వా నువ్వు?"

"లేదు! నేనే లీడర్‌ను."

"ఛా!..."

"నా భార్య ఎడినా పాత బాయ్‌ఫ్రెండ్ ఆంటోనియో నీకెలా తెలుసు?"


"ఓహో... అది తెలుసుకోవడానికి, అప్పటి నుండి గింజుకుంటున్నావా?..."


"......."

"సరే చెప్తా విను. నీ భార్య పాత బాయ్‌-ఫ్రెండ్ ఆంటోనియోకు..."

ఆమె చెప్పబోతుంటే, మధ్యలోనే ఆపి-

"నువ్వలా పదే పదే..నీ భార్య పాతబాయ్‌-ఫ్రెండ్ అనక్కరలేదు. ఆంటోనియో అంటే చాలు!" అన్నాడు.






"కుదరదు. అసలు రహస్యం ఇక్కడే ఉంది. చెప్పాలా వద్దా?" అంది ఉడికిస్తూ.

"సరే చెప్పి చావు!..." అన్నాడు.

"ఇక విను! నీ భార్య పాత బాయ్-ఫ్రెండ్ ఆంటోనియోకు మారియా అని ఒక గర్ల్-ఫ్రెండ్ ఉంది. ఆ మారియాకు మైక్ అని ఒక బాయ్ ఫ్రెండ్ ఉన్నాడు... ఆ మైక్ భార్య పేరు క్లారా. ఆ క్లారా పాత భర్త పేరు డేవిడ్. అతడి రెండో గర్ల్-ఫ్రెండ్ పేరు వెరోనికా.... ఆ వెరోనికా రెండో బాయ్-ఫ్రెండ్ మిగేల్ యొక్క మూడవ భార్య మార్గరీటాకు రెండో భర్త ఫ్రాన్సిస్కో తమ్ముడు కార్లోస్ నా క్లాస్‌మేట్. అలా నీ భార్యతో పరిచయం."

ఈ పరిచయం విని కళ్ళుతిరిగి కిందపడ్డాడు ఓలే.

తమాయించుకొని లేచి నిలబడ్డాడు.

"అబద్ధం!" అని అరిచాడు.

"అరే!... నిజం రా బాబు!" అంది.

"న్నో!!..నేను నమ్మను!!!!"

"అరే! నిజం.... నమ్మరా నాయనా!"

"మర్యాదగా నిజం చెప్పు!"

"ఏంటి బెదిరిస్తున్నావా?... నీ బ్యాంకు ఖాతాలో ఉన్న 4367 డాలర్లా మీద ఒట్టు.. కావాలంటే, నీ పాత గర్ల్‌ఫ్రెండ్ సిల్వియాను అడగరా."

సిల్వియా పేరెత్తగానే నోరు తెరిచాడు.

"అన్నట్టు... ఆమె నీతో బ్రేకప్ చెప్పుకున్నాక హ్యాపీగా ఒక సైనికుడిని పెళ్ళి చేసుకొని ఒక పాపను కూడా కన్నది. ఆ పాప పేరు రోసా." అంది సౌమ్య.

ఓలే లబో దిబోమని- "ఇక చెప్పకు!... నువ్వెవరో డేంజర్ దానిలా ఉన్నావ్!" అని వెంటనే ఫోన్ తీసుకొని, బయటికి నడిచాడు.

తనకు ఈ కాంట్రాక్ట్ ఇచ్చిన ఓసేకు ఫోన్ చేసి- "అరేయ్! ఎవ్వర్రా అది. ముష్టి వెయ్యి డాలర్లకు కక్కుర్తిపడి, ఈ పనికి ఒప్పు కున్నాను!" అన్నాడు అరుస్తూ.

"ఏమయ్యింది?" చిరాగ్గా అన్నడు ఓసే.

"ఆమె, నా జాతకం మొత్తం చెప్తోంది!" అన్నాడు.

"ఫ్రీగా జాతకం చెప్తుంటే... విని ఎంజాయ్ చెయొచ్చు కదరా? ఏంటి సమస్య?" అన్నాడు.

"అరేయ్! నా పెళ్ళాం జాతకం కూడ చెప్తోందిరా..."

"ఓహ్! ఫ్యామిలీ ప్యాకా? ఐతే విను. ఫ్రీయే కదా?"


"ఏంటి జోకా?"

"ఆమె మొహాన ఇంత క్లోరోఫాం కొట్టి, మందు కొట్టి పడుకోక, ఎందుకు ఈ టెన్షన్?"

"ఆమెను చూస్తే భయం వేస్తోంది."

"ఐతే... దుప్పటి కప్పుకొని, అటు తిరిగి పడుకో."

"రేయ్! ఇంతకు ఆమె ఎవరురా?"



"ఎవరో నాకేం తెలుసు? ఒక ఇండియన్ కస్టమర్ ఈ పని ఇచ్చాడు..నేను నీకు అప్పగించాను!"

"ఇది ఆన్సరా?"

"మరి ఏం చెప్పమంటావ్ రా? లేని ఆన్సర్‌ను సృష్టించి చెప్పమంటావా?"

"అసలు ఈ పని ఒప్పుకునేటప్పుడు... ఆ అమ్మాయి బ్యాక్‌గ్రౌండ్ కనుక్కోలేదా?"

"ఫోన్ పెట్టెయ్యి! నాకు ఇంకో ఫోన్ వస్తోంది!..."

"రేయ్! నాటకాలు వద్దు. మర్యాదగా చెప్పు."అన్నాడు.

"ఈ ఫోన్... అదే కష్టమర్ నుండిరా! కనుక్కొని చెప్తాను. ఫోన్ పెట్టెయ్యి." అని కట్ చేసాడు ఓసే.

"ఈడియట్!" అని తిట్టుకుంటూ... ఫోన్‌ను బండకేసి బలంగా బాదాడు ఓలే.

ఫోన్ పగిలి ముక్కలయ్యింది.

✦✦✦

కిడ్నాప్ చేస్తే 10000 డాలర్లు ఇస్తామన్న సుబ్బు, ఓసేకు ఫోన్ చేసాడు.

చేసీ చెయ్యడం తోనే తిట్టడం మొదలుపెట్టాడు–

"రేయ్! సిగ్గులేని ఎదవ!! నువ్వు కిడ్నాపర్‌వారా? సిగ్గుందిరా నీకు? నీ బదులు రోడ్డు మీద తిరిగే కుక్కకు చెప్పినా... ఆ అమ్మాయిని ఎత్తుకొచ్చేది!" అన్నాడు సుబ్బు.

"అమెరికారోడ్లపై కుక్కలు తిరగవు కానీ ఎందుకీ తిట్లు?"

"నేను చెప్పిన పని నువ్వు చేయలేదు కాబట్టి!"

"అదేంటి!... పని అయ్యింది కదా!... మా వాడు ఆమెను ఎత్తుకు పోయాడు. రెండు రోజులు ఆగి వదిలేస్తాడు. అదే కదా కాంట్రాక్ట్!" అన్నాడు ఓసే.

"నో!.. ఆ అమ్మాయి ఇప్పుడు నా కళ్ల ముందే ఉంది! "


"ఐతే నువ్వే కిడ్నాప్ చేసుకోవచ్చుగా.."

"కుళ్ళు జోకు."

"ఎక్కడుంది ఆ అమ్మాయి?"

"కారులో తన ఇంటికి వెళ్ళిపోతోంది."

"మరి... మా వాడు ఎవరిని ఎత్తుకుపోయాడు?"




"నాకేం తెల్సురా పంది వెధవ! నువ్వు మాత్రం నాకు చాలా నష్టం తెచ్చిపెట్టావ్! నిన్ను ఊరికే వదలను!" అన్నాడు సుబ్బు.


'ఏడిసావ్! కిడ్నాప్ చేయడానికి నాలాంటి చీప్ రౌడీని మాట్లాడుకున్నప్పుడే అర్థమయ్యింది నీ దగ్గర బడ్జెట్ లేదని.' అని మనసులో అనుకుని, బయటికి మాత్రం– "ఏం జరిగిందో కనుక్కుంటాను." అన్నాడు.


"కనుక్కొని? ఏం చేస్తావ్? ఆమె ఇంటికి వెళ్ళిపోతోంది. ఇప్పుడేం చేయలేవు!"


**(సశేషం)**



# కార్టూన్లు



T.Vలో కుక్కల ప్రోగ్రాం వస్తుంది
మన వాడ కుక్కలన్నీ చేరాయండీ.


ప్రెగ్నెంట్ లేడీ అనుకొని......,
పాపం...లిఫ్టిద్దామని ఆపమన్న
కాదు.... కాదు.. వెళ్ళనీ....!!
!?
M.A.రవూఫ్


ఒక్కసారన్నా తియ్యగా కబుర్లు చెప్పవేమిటీ?
నేను చక్కెరని కాశీలో వదిలేశాను... అందుకే!!


మన సినిమా కథ, రొటీన్‌కి భిన్నంగా వుంటుంది! సార్!
క్లైమాక్స్‌లో, విలన్, హీరోయిన్ని పెళ్లి! హీరో జైలుకి!


మీసం పెంచితే పెంచావ్
మీ ఆవిడ ముందు ఎందుకు
తిప్పావు...
TR బాబు


అవునురా! ఉన్నవి నాలుగు వెంట్రుకలు కాబట్టే, అవి
ఎలా దువ్వితే గ్లామరస్‌గా కనిపిస్తానా
అని ప్లాన్ చేసుకుంటున్నా!




# మతిమరుపు గోవిందం

ములుగు లక్ష్మీ మైథిలి-9440088482.

**"ఏమోయ్! ఇంటికి తాళం వేసావా?" అడిగాడు భర్త గోవిందం వీధి మలుపు తిరుగుతూ.**

**"అయ్యో రామా... ప్రతీసారీ మీరేగా తలుపులు వేసేది... కొత్తగా నన్ను అడుగుతారేంటి?" అంది భార్య కాంతం.**

**"అయితే ఇప్పుడెలాగే... అవతల బస్సు టైం అవుతోంది." కంగారు పడుతూ చెప్పాడు గోవిందం.**



"సర్లే.. ఏం చేస్తాం.. బస్ ఎక్కాక పక్కింటి ఆయనతో ఫోన్ చేసి కనుక్కుందాం." విసుక్కుంది కాంతం.

బస్టాండ్‌లో హైదరాబాద్ వెళ్లే బస్ దగ్గర నిలబడి ఉన్న గోవిందాన్ని... అటుగా వెళుతున్న ఒక వ్యక్తి చూసి–

"ఏంటి గోవిందం! ఇక్కడ నిలబడ్డావు? మనం ఎక్కాల్సింది టూరిస్ట్ బస్...పద వెళదాం" అన్నాడు అతను.

"అవునూ నువ్వు ఎవరూ? నిన్ను ఎక్కడో చూసినట్టు వుంది" అన్నాడు బుర్ర గోక్కుంటూ గోవిందం..

"నీ మతిమరుపుతో పెద్ద చిక్కు వచ్చిపడింది. నువ్వే కదా... ఈ బస్‌కి తిరుమల వెళ్ళటానికి టికెట్ బుక్ చేసుకున్నావు. ఆ బస్ డ్రైవర్‌ని." చెప్పాడు కోపంతో.

"ఓహో అలాగా!..." అనుకుంటూ అతని వెనుక వెళ్ళాడు గోవిందం.

✦✦✦

"అందరూ దిగండి... తిరుమల వచ్చింది." అంటూ కేకలు వేసాడు డ్రైవర్.

"అదేంటి! నేను శ్రీశైలం తీసికెళ్ళమంటే... ఇక్కడ ఆపావు. మేము దిగము గాక దిగము." చెప్పాడు గోవిందం. సీట్లో నుంచి కదల కుండా.







చాలా సేపు గోవిందాన్ని బతిమిలాడి విసిగి పోయాడు డ్రైవర్. కడుపులో ఆకలి దంచేస్తోంది. ఇతను దిగేలా లేడు...

'ఓరి దేవుడో..! వీడెక్కడ దొరికాడు రా బాబు... పిలిచి మరీ ఎక్కించుకున్నందుకు బాగా శాస్తి జరిగింది.' అను కుంటూ... బాగా ఆలోచించి– "అయ్యా! నేనే మరిచిపోయాను. ఇదే శ్రీశైలం. దిగండి మహాప్రభో!" అంటూ రెండు చేతులు పట్టుకొని ప్రాధేయ పడ్డాడు డ్రైవర్.

"అద్దదీ!... అలా రా దారికి...." అంటూ భార్యతో–

"బ్యాగులను తీసుకుని దిగవే!... వీడు మళ్లీ ఎక్కడికి తీసి కెళతాడో?..." అంటూ దిగి పోయాడు గోవిందం.




కొంతదూరం నడిచాక...

"ఏమేవ్!... మన ఇంటికి తాళం వేసామో లేదో పక్కింటి పాపా రావుతో మాట్లాడాలి... ఫోన్ ఇవ్వు!" అడిగాడు గోవిందం.

"అయ్యో!... నేను ఫోన్ తేవడం మరిచి పోయాను..." ఒక్క క్షణం ఆలోచించి...

"ఒక పని చేయండి... మీ దగ్గర తాళాలు ఉన్నాయేమో చూడండి... తాళాలు, మీపర్సులో ఉంటే...మన ఇంటికి వేసినట్టే" అంటూ చెప్పు కొచ్చింది... గొప్ప పని సాధించినట్లు.

గోవిందం తన చొక్కా, ప్యాంటు, తెచ్చిన బ్యాగులను వెతికాడు. తాళాలు, పర్సు కనబడలేదు.

"అవి ఎక్కడ పెట్టానో గుర్తు రావట్లేదు. సరేలే... పద ముందు ఆ షిర్డీ సాయిబాబాను దర్శనం చేసుకుందాం..." అంటూ కదిలాడు గోవిందం.

అతని పక్కనుంచి...

"గోవిందా..గోవిందా.. ఏడుకొండలవాడా వెంకటరమణ... గోవిందా... గోవిందా..." అంటూ భక్తులు వెంకటేశ్వరుని స్మరించు కుంటూ వెళుతున్నారు.



# దొంగలు బాబోయ్ దొంగలు

—AVM





# మనవరాలితో మూడువారాలు

సునీల పోతుల-8884402880

**"ఇచ్చూ!... లేవరా తల్లీ! స్కూలుకు టైం అవుతోంది. లేటైతే బస్ తప్పిపోతుందిరా! " అరగంట నుండీ మా ఆవిడ ఇదేపాట ఎంత ఓపిగ్గా పాడుతున్నా మెలుకువే రానట్టు దుప్పటి ముసుగుదన్ని నిద్రనటిస్తోంది మా మనవరాలు 'ఇషిక'.**

**అప్పటికి సమయం ఉదయం ఆరున్నరైంది. ఎనిమిదికల్లా వాళ్ళ స్కూలుబస్ ఇంటిముందుకి వస్తుంది. మనపిల్ల రడీగా ఉండి బస్సెక్కిందా సరే... లేకపోతే రయ్యిమని వెళ్ళిపోతుంది.**

అందుకే ఎలా అయినా బస్ తప్పిపోకుండా చూడాలని అరగంట నుండీ దాని అమ్మమ్మ తెగతాపత్రయపడుతోంది గాని అదేమీ జరిగేటట్టు నాకైతే మాత్రం కనబడ్డం లేదు.

✦✦✦


నెలరోజుల క్రితం అర్ధరాత్రి ఫోను చేసి-

"నాన్నా! నన్నొక త్రీవీక్స్ యూఎస్‌కి రమ్మంటున్నారు... నాకైతే వెళ్ళాలనే ఉందిగాని, మూడువారాలు 'ఇచ్చూ' ని 'బజ్జీ' ఒక్కడూ మేనేజ్ చెయ్యలేడు.... నువ్వూ అమ్మా వచ్చి దాన్ని చూసుకుంటానంటే ఓకే చెప్తాను." అంది మా అమ్మాయి నీలూ. హాయిగా మూడు వారాల పాటూ మనవరాలితో గడిపే అవకాశం వస్తుంటే ఏ తాతా అమ్మమ్మా కాలదన్నుకుంటారు గనుక.

అందుకే అరక్షణం కూడా ఆలోచించకుండా "తప్పక వస్తామమ్మా! నువ్వు ఓకే చెప్పెయ్" అని మాటిచ్చేసాను మా అమ్మాయికి.

అంతే. ఆ తరవాత టికెట్ గికెట్ వీసాగీసా, లాంటి ఏర్పాట్లు పూర్తిచేసుకొని, మా అమ్మాయి నిన్న ఫ్లైటెక్కేసింది.

✦✦✦




టైం ఏడు కావస్తోంది... ఇచ్చూ ఇంకా మంచం మీదే ఉంది. మా ఆవిడ పట్టువదలని విక్రమార్కురాలిలా తన ప్రయత్నం కొనసాగిస్తూనే ఉంది.

ఇంతలో మెల్లగా దుప్పటిలోనుండి తల బయటపెట్టి బాధగా చూస్తూ- "ఐ యామ్ గెట్టింగ్ సివియర్ 'హార్టెటేక్' అమ్మమ్మా. నేను స్కూలుకి వెళ్ళను" అనిచెప్పి మళ్ళీ ముసుగు తన్నేసింది మనవరాలు.

ఏ తలనొప్పో అయితే "అమృతాంజనం రాస్తాను తగ్గిపోతుంది" అని చెప్పేదేమో, సివియర్ హార్టెటేకంటే ఏం చెప్పాలో తెలీక వెర్రి చూపులు చూసింది వాళ్ళమ్మమ్మ.

సో....నేను రంగప్రవేశం చెయ్యకతప్పలేదు.

"హార్ట్ ఎటేక్కి నాన్న దగ్గర మాత్రలున్నాయమ్మా! అడిగితెస్తానుండు. వేసుకుంటే తగ్గిపోతుంది" అంటూ రెండడుగులటు వేసానో లేదో... "నాన్నని లేపొద్దులే తాతా. కొంచెం తగ్గింది. స్కూలుకి వెళ్తాను గాని ఈ రోజు స్నానం చెయ్యను. ఆల్సో నా టీత్ నువ్వే బ్రష్ చేయించి, టిఫిన్ కూడా తినిపించాలి. అలా అయితేనే వెళ్తాను" అంది. 'ద బాల్ ఈజ్ ఇన్ యువర్ కోర్ట్... డిసైడ్" అన్నట్టు మావేపు చూస్తూ.

చెయ్యననక చస్తామా. ఏకకంఠంతో సరే అన్నాక కిందకి దిగారు మా యువరాణీవారు. దాన్నెత్తుకొని నేను బాత్రూంలోకి ఒక్కదూకు దూకితే వాళ్ళ అమ్మమ్మ టిఫిన్ చెయ్యడానికి కిచెన్లోకి పరిగెట్టింది.

పదినిమిషాలు కష్టపడి పళ్ళుతోమి... మొహం కడిగి బాత్రూం నుండి బయటకు తీసుకొచ్చాను.

యూనీఫామ్ తీసి చేతికిచ్చి వేసుకోతల్లీ అంటే "ఛీ!ఛీ!! నీ ఎదురుగానా! నువ్వు బయటకెళ్ళు!" అంటూ నన్ను బయటకితోసి తలుపేసుకుంది ఇచ్చమ్మ.

"వేలెడంతలేవు... నీకూ సిగ్గే" అనుకుంటూ బయటకొచ్చి, టిక్కూటిక్కూమంటూ కొట్టుకుంటున్న గడియారం వేపు భయం భయంగా చూస్తూ నిలబడ్డాను. అనంతంగా సాగిన అనేకమైన నిమిషాల తరవాత ఎట్టకేలకూ తలుపులు తెరుచుకోవడంతో నేనూ, నాతోపాటూ టిఫిన్

ప్లేట్ చేత్తోపట్టుకొని వాళ్ళమ్మమ్మా ఎంటరయ్యాం గదిలోకి.

"పూరీ ఎవరు చెయమన్నారమ్మమ్మా! అదంటే నాకసయ్యం అని తెలీదా నీకు?..." అన్న గాండ్రింపుకి మాట పడిపోయింది మాకు.

"నాకు దోశ కావాలి. అది చేస్తేనే స్కూలుకి వెళ్తాను."

అంతే! వెంటనే పరుగెత్తింది వాళ్ళమ్మమ్మ ఫ్రిజ్ దగ్గరకి. అదృష్టవశాత్తూ అందులో కాస్త దోశపిండి దొరకడంతో రెండుదోశలు వేసుకొని పరుగెత్తుకొచ్చింది.

ఈ లోపులో నేను షూ తొడగడం పూర్తిచేసి, ఆవిడచేతిలో ప్లేటందుకున్నాను. ఆవిడేమో డ్రెస్సింగ్ టేబుల్ మీదున్న దువ్వెనందుకుంది. సిమల్టేనియస్ ఆపరేషన్ ఆఫ్ ఫీడింగ్ ఎండ్ కూంబింగ్... ఇలా పూర్తయిందో లేదో అలా బస్ హార్న్ వినిపించింది కిందనుంచి.

ఇక ఆ తరవాతంతా ఫాస్ట్ ఫార్వర్డే. మళ్ళీ నాకు ఒంటిమీద స్పృహ వచ్చేసరికి కదలడానికి సిద్ధంగా ఉన్న బస్సెక్కుతూ కనిపించింది ఇచ్చూ.

కాస్త టిఫిన్ తిని, రెండుగుక్కల కాఫీనీళ్ళు గొంతులో పోసుకున్నాక గాని తేరుకోలేక పోయాము ఇద్దరం.


చూస్తుండగా సమయం గిర్రున తిరిగి... సాయంత్రం మూడూయాభై అయిపోయింది.


హడావుడిగా పరుగుతీసాను క్రిందకి. నేను చేరుకున్న ఐదునిమిషాల్లోనే బస్ రావడం... అందులోనుండి మా లిటిల్ మిస్ దిగడం జరిగింది. కనీసం నావేపు చూడనుకూడా చూడకుండా, తన స్కూలుబేగ్ నా మీద పారేసి, లిఫ్టెక్కి పైకి వెళ్ళిపోయింది.


ఇంట్లోకి ఇంకా నేను అడుగుపెట్టనే లేదు "గులాబ్ జామ్ ఎవరు చెయ్యమన్నారమ్మమ్మా నిన్ను. ఐ డోంట్ వాంటిట్. ఐ వాంట్ రస్మలై' అంటూ వాళ్ళమ్మమ్మమీద అది వేస్తున్న రంకెలు నాచెవినపడ్డాయి.

"నాకు రస్మలై చెయ్యడం రాదు బంగారం. ఈసారికి గులాబ్‌జామ్ తినెయ్. సాయంత్రం నువ్వూ తాతా బయటకెళ్ళి తెచ్చుకుందురుగాని" అంది.







ఏ కళనుందో గులాబ్‌జామ్ తిని ఆడుకోవ డానికి పరిగెత్తింది.

వెళ్ళిన పిల్ల ఎంతకీ ఇంటికిరాదే... ఏడు గంటల వరకూ చూసి వాళ్ళ అమ్మమ్మ వెళ్ళింది. అరగంట తరవాత విజయగర్వంతో తిరిగొచ్చింది ఇచ్చూని వెంటేసుకొని.

వచ్చిన మరుక్షణమే మళ్ళీ మొదలైంది జగడం. "నేను స్నానం చెయ్యనమ్మమ్మా, ఐ విల్ ఓన్లీ వాష్ మై హేండ్స్ ఎండ్ ఫీట్ దట్సాల్!" అంటూ.

ఏం చేయగలం కాళ్ళావేళ్ళపడ్డం తప్ప. అదే చేసి ఎలాగోలా స్నానం చెయ్యించ గలిగింది. బాగా ఆడుకొని అలిసిపోయిన తర వాత వేడినీళ్ళు స్నానంచేసిందేమో నిద్ర ముంచుకొస్తున్నట్టుంది ఏ గొడవా చెయ్య కుండా అన్నంతిని, మంచం ఎక్కిన ఐదు నిమి షాల్లోనే నిద్రపోయింది. మల్లెమొగ్గలా ముడు చుకు పడుకున్న మాచిన్ని బంగారాన్ని చూసు కుంటూ తెగమురిసిపోయాం.

తెల్లవారాక మళ్ళీ మామూలే. ఆ తరవాత మిగిలిన రోజులన్నీ...ఒక్క ఆదివారాలు తప్ప- పూరీ చేస్తే దోశా, దోశ చేసిన రోజు ఇడ్లీ, ఉప్మా అయితే పొంగల్. స్నానం చెయ్య నని ఒకరోజూ, పళ్ళుతోముకోనని ఇంకొక రోజూ, పాలుతాగనని మరొకరోజూ... స్కూలు కెళ్ళ ననీ ప్రతీరోజూ... మధ్యమధ్యలో "ఎందుకు ఎప్పుడూ ఏదో ఒకటి చెయ్యమని చెప్తావు. నీ మాట ఎప్పుడు విన్నానమ్మమ్మా నేను" లాంటి సెటైర్లూ....




ఇలా చూస్తుండగానే మూడువారాలూ మూడు రోజుల్లా గడిచిపోయాయి.

నీలూ తిరిగొచ్చే రోజొచ్చేసింది. ఆదివారం కావడంతో అందరం ఎయిర్‌పోర్టుకి వెళ్ళి రిసీవ్ చేసుకున్నాం తనని. ఆ రోజంతా వాళ్ళమ్మ తెచ్చిన గిఫ్ట్స్ చూసుకొని మురిసిపోవడంతోనే సరిపోయింది ఇచ్చూకి.

✦✦✦

మరసటిరోజు సోమవారం. ఉదయం ఆరు గంటలకి ఎవరో కొట్టిలేపినట్టు లేచికూర్చుంది ఇచ్చూ. బుద్ధిగా బ్రష్ చేసుకుంది. గీజర్ వేసుకొని, మర్యాదగా స్నానంచేసింది.

యూనిఫామ్, షూసూ తనే వేసుకుంది. వాళ్ళమ్మమ్మతో తలదువ్వించుకొంది. టిఫిన్ చేస్తున్న వాళ్ళమ్మ- "ఇచ్చూ! వచ్చి టిఫిన్ తీసుకో" అనగానే... బుద్ధిగా వెళ్ళి ప్లేటులో పెట్టిచ్చిన టిఫిన్-మూడుపూరీలు నోరు మూసుకు తిని, నోరెత్తకుండా పాలు తాగింది. బేగ్ భుజాన వేసుకొని బుద్ధిగా బస్ దగ్గరకి బయలుదేరింది. నిన్నటిదాకా నిప్పురవ్వలా కణకణ మండిన మనవరాలు ఒక్కరోజులో నోట్లో నాలికలేని గువ్వపిల్లలా మారిపోవడం చూస్తే... గుండె పిండేసినట్టైంది నాకు.


"అయ్యోపాపం! దీనికి కష్టాలు మళ్ళీ మొద లయ్యాయి" అనుకున్నాను బాధగా. వాళ్ళ అమ్మమ్మకూడా అచ్చు నాలాగే బాధపడుతు న్నట్టు తనమొహం చూడకుండానే తెలిసి పోయింది నాకు.


# కార్టూన్లు



నీ సొరంగం తగ వెయ్యా! బ్యాంక్ ఆపక్కన ఉందిరా!


నీవు కోర్టుకు ఖర్చరు గీయలేవు! అందుకే బయటకు వచ్చాం!
కోర్టు నిష్ఠ


కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లకు అలవాటు పడినందు వలన నీ మెదడు కుంచించుకు పోయిందోయ్....
పెండేల



వినవే.. బర్రె పిల్లా
టిక్‌టాకున్నప్పుడే బాగుండేది! తలుపులేసుకుని ఓ గదిలో డ్యాన్సులేసేది. ఇప్పుడు నా ముందే గెంతుతోంది!!
బాబోయ్....
టిక్‌టాక్‌పై నిషేధం!
వడ్డేపల్లి వెంకటేశ్వర్లు



OTTలో చూడండి
నేడే
సైలెన్స్
రుచీపచీ అనుకోకుండా నోరుమూసుకుని తిను... రేపు ఓటీటీ లోల సినిమాలొస్తే ఇవే ఉండును
కళాధర్



మన పిల్లలు ఆన్‌లైన్ క్లాసుల్లో చదువుతున్నా... స్కూళ్ళ వాళ్ళు మనం దాచిన దానికంటే రెట్టింపు ఫీజులు దోచేస్తున్నారు.. కట్టలేక చస్తున్నాం!
R.R.E.M. SCHOOL
B.K.T. BANK





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P


ఈ సంబంధం వదులుకుంటే
మళ్లీ ఇంతటి కురూపసి
దొరకడం చాలా కష్టం!!


ఏంటి.. పీకేస్తారా? అందుకే మీది
మట్టిబుర్రనేది.. బయట కరివేపాకు
రేటెంతుందో తెలుసా మీకు?


పట్టుమని పది సీరియళ్ళు చూశానో లేదో
అప్పుడే కొరకొరా చూస్తుంటారు.. ఇక ఇన్ని
ఆంక్షలున్న ఇంట్లో వేగడం నావల్లకాదమ్మా!!




RIP
RIP
RIP
మా ఆయనది మరీ
జాలిగుండె...!!


మన పెళ్లయి ఇన్నేళ్ళ నుంచి
నువ్విస్తున్న కాఫీకి నేనెప్పుడైనా
వంకలు పెట్టానా చెప్పు...?
నేను రోజూ
ఇస్తున్నది టీ

Hasyanandam October 2020. RNI No. APTEL 08387/01/1/2003-TC








With Jaquar Taps

Best Cartoon of the Month




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548